"బాణం" మార్కు కర్పూరం బిళ్ళలు
మరియు
"రెయిన్ బో" అతి సువాసనగల
"RAINBOW" అగరు బత్తీలు
ఎల్లప్పుడు వాడండి
Manufactured by
ANUPAMA INDUSTRIES
12-14, Kazi Sayed St., BOMBAY—9.

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1818 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 12

శుదరాను మంగళవారం 12-4-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1.

నాగాసమస్యను అంతర్జాతీయం చేయాలని స్కాట్ ప్రయత్నం

భారతప్రభుత్వం అసమ్మతి: ఇది పూర్తిగా ఆంతరంగిక సమస్యే

లోక్‌సభలో దినేశ్‌సింగ్ ప్రకటన:

స్కాట్‌ను పంపెయ్యాలని సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

నాగా, సమస్యను అంతర్జాతీయ సమస్యగా పరిణమింప జేయడానికి రివరెండ్ మైఖేల్ స్కాట్ చేస్తున్న ప్రయత్నం వల్ల భారత ప్రభుత్వం తన అసమ్మతి, అసంతృప్తిని ప్రకటించింది. ఆయనకు ఈ సంగతిని తెలియపరచింది.

ఈ సమస్య పూర్తిగా భారత దేశం ఆంతరంగిక సమస్యేనని కూడా ఆయన విశదంచేశారు.

నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో విదేశాంగ సహాయమంత్రి శ్రీ దినేశ్ సింగ్ వెల్లడి చేశారు. రివరెండ్ స్కాట్‌ను దేశంనుంచి పంపించివేయాలని కోరుతూవచ్చిన అనేకమైన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ మూత మంతనాలు జరుగుతూ ఉండగా, ఆయనను దేశంనుంచి వెళ్లిపోవలసిందిగా కోరడం సబబా కాదా అన్న విషయం ఆలోచించబడినదని, అయితే, అందుకు ఇది అదనైన సమయంకాదని ప్రభుత్వం అనుకున్నదని శ్రీ సింగ్ తెలియజేశారు.

శ్రీ బింగారెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానంఇస్తూ, అజ్ఞాత నాగ నాయకులు తమ ప్రధానమంత్రితోను, క్యాబినెట్ మంత్రులతోను మామూలైన హోదా కావాలని కోరలేదని, అయితే వారికి యీ మంతనాలలో అటువంటి హోదాను ఇవ్వే ఆలోచన కూడా లేదని శ్రీ సింగ్ చెప్పారు.

నాగాతిరుగుబాటు దమనచర్యలు పూర్తయి మంతనాలు జరుగుతూ ఉండగా వారితో ప్రభుత్వ మంతనాలు జరుపుతూ ఉండటంవల్ల శ్రీ డి. సి. శర్మ తమ ఆసంతృప్తిని వ్యక్తం చేశారు. నాగ విద్రోహులపై కటినమైన సైనిక చర్యలు అవలంబించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ దినేశ్‌సింగ్ ఇట్లా చెప్పారు: 'అజ్ఞాత నాగ నాయకులతో మంతనాలు ప్రారంభమై రెండు సంవత్సరాలు కావస్తున్నది. ఈ విద్రోహులలో ఒక వర్గం దమనచర్యలకు దిగుతూ ఉన్నప్పటికీ, శాంతియుతమైన మార్గాలద్వారా ఒక పరిష్కారమార్గాన్ని అన్వేషించవచ్చునని అప్పుడు అనుకున్నాము. అయితే ఇప్పుడు మా మంతనాలలో అటువంటి పరిష్కారం సాధ్యం అవునా, కాదా అనే దశ సంప్రాప్తం అయింది. వాళ్లు మంతనాలు సాగిస్తున్నారు. అవతల కొన్ని కొన్నిదమనచర్యలు కొనసాగుతున్నాయి. శాంతియుతమైన పరిష్కార సాధనకు అంగీకరించిన అనంతరం ఇక మంతనాలు వద్దు అనుకునేలోపల, ఆశాంతియుత పరిష్కారంకోసం సుష్టు అయిన ప్రయత్నం జరుగవలసేవుంది.

శ్రీ ఆర్. చక్రవర్తి ప్రశ్నకు సమాధానంఇస్తూ, సైనిక చర్యల నిల్పుదలను క్రియాత్మకం చేయడం ఎట్లా అనే విషయంపై ఇప్పుడు మంతనాలు కొనసాగుతున్నట్లు శ్రీ దినేశ్‌సింగ్ పేర్కొన్నారు.

నాగభూమి సమస్యను మధ్య స్థిత్వం వహించి పరిష్కరించేందుకు ఏలుగా అంతర్జాతీయ వాయకులైన వ్యక్తులను ఆహ్వానించడం అవసరమని శ్రీ రివరెండ్ స్కాట్ బ్రిటిష్ పత్రికలకు ఉత్తరాలు వ్రాశారా అని శ్రీ బాబీ అడిగారు.

రివరెండ్ స్కాట్ అటువంటి ఉత్తరాలు వ్రాశారని, తత్విధంగా ఈ సమస్య అంతర్జాతీయం చెయ్యడాన్కి భారత ప్రభుత్వం [illegible] చేస్తూ ఉన్నట్లు శ్రీ దినేశ్‌సింగ్ సమాధానం ఇచ్చారు.

ఈ సమస్య పూర్తిగా భారతదేశం ఆంతరంగిక సమస్య అని కూడా శ్రీ సింగ్ విశదం చేశారు.

ఇంకో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, శాంతి సంఘం అంతా కూడా ఇదేవిధంగా బయటివారిని యీ సమస్యలోనికి తెచ్చిపెట్టడానికి కృషి చేశారన్నమాట నిజం కాదని, ఆ సంఘంలో ఒక్క సభ్యుడు మాత్రం అందుకోసం ప్రయత్నించాడని, అందుకు ఆ ప్రభుత్వం తన అసమ్మతిని తెల్పిందని శ్రీ సింగ్ తెలియజేశారు.

శ్రీ హేమ్‌బారువా మాట్లాడుతూ, ఇప్పుడు రాజధానిలో మంతనాలు జరుపుతూ, అచ్చట నాగభూమిలో నాగ విద్రోహులు దమనచర్యలు సాగిస్తున్నారని అన్నారు. అంతేగాక రెవరెండ్ స్కాట్ భారతదేశం యోగక్షేమాలకు విరుద్ధమైన పనులు చేస్తున్నారు. ఈది ఇట్లా ఉన్నది గనుక, ప్రభుత్వం రివరెండ్ స్కాట్‌ను భారత్‌నుంచి సాధ్యమైనంత త్వరలో వెడిలిపోవలసిందిగా కోరుతుందా అని శ్రీ బారువా అడిగారు.

భారత ప్రభుత్వం తన అసమ్మతిని రివరెండ్ స్కాట్‌కు తెలియజేసిందని, అయితే ఆయన్ను దేశంనుంచి వెళ్లిపొమ్మనడం మంచి సమయం కాదని ప్రభుత్వం అనుకుంటున్నదని శ్రీ దినేశ్‌సింగ్ సమాధానం చెప్పారు.

శ్రీ దినేశ్‌సింగ్ యీ సమాధానంపట్ల శ్రీయుతులు బారువా, చాడీలు అభ్యంతరం తెల్పడమేగాక, రివరెండ్ స్కాట్‌ను ప్రభుత్వం దేశంనుంచి బహిష్కరించాలని కోరారు.

అంతకుముందు శ్రీ లింగారెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానంఇస్తూ 1965 సెప్టెంబర్ 15 మొదలు 1966 మార్చి 15 వరకు గడిచిన ఆరు నెలలలోను విద్రోహులు 96 సార్లు దమనచర్యలకు దిగారని, వీటిలో నాగాలాండులో 3, మణిపూర్‌లో 49, అస్సాంలో 30, ఇతర ప్రదేశాలలో 14 సార్లు ఈ నాలుగు దమనచర్యలు జరిపారని శ్రీ దినేశ్ సింగ్ తెల్పారు.

అయితే ప్రధాన మంత్రితో మంతనాల, ఆరంభం అయిన దగ్గరనుంచీ యీ దమనచర్యలు తగ్గుముఖం పట్టాయి అన్నారు.

అజ్ఞాత నాగ విద్రోహుల అక్రమచర్యలను, విరోధించడానికి అస్సాము, నాగాలాండు మణిపూర్ ప్రభుత్వాలు తగు చర్యలు అవలంబిస్తున్నాయని, ఈ దమనచర్యలను, అరికట్టడానికాను పోలీసు బలాన్ని, అవసరమైతే భద్రతా బలాలను గూర్చి [illegible] చేసినట్లు సందని ఈ రాష్ట్ర ప్రభుత్వాలు క్రింది అధికారులకు ఆదేశాలు పంపించాయని మరో ప్రశ్నకు సమాధానఇస్తూ శ్రీ సింగ్ వ్యక్తం చేశారు.

నాగాలాండు భారతదేశంలో అంతర్భాగం అనే ప్రతిపదికమీదనే యీ సమస్యకు యే రకమైన పరిష్కారం అయినా సాధ్యమని అజ్ఞాత నాగ నాయకులకు ప్రభుత్వం స్పష్టం తెలియ జేసిందా అని అడగ్గా, ఈ విషయంలో ప్రభుత్వం వైఖరి యేమో స్పష్టంగానే వున్నదని శ్రీ సింగ్ సమాధానం చెప్పారు. భారత్ యూనియన్‌లోనివో కొన్ని సర్దుబాట్లు జరగడం అనే ఒక్క పద్ధతిపైననే ఈ ఆలోచనలు జరగాలి అన్నారు.

కోహిమా సమీపంలో నెలకొల్పుకున్న శిబిరాన్ని అజ్ఞాత నాగులు ఖాళీచేసి వెళ్ళిపోయారని ఇంకో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, శ్రీ దినేశ్‌సింగ్ తెలియజేశారు.



ఈ నెల 9 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో బెంగాల్ వ్యవసాయ మంత్రితోను ముఖ్యమంత్రితోను చర్చిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

రొడీసియాకు నూనె చేరవేసే నౌక అటకాయింపు

భద్రతామండలి ఇచ్చిన అధికారంతో బ్రిటిష్ నౌకాదళం శీఘ్ర చర్య

సమితి కార్యాలయం, ఏప్రిల్ 11: రొడీసియాలకు నూనె సరఫరాను నిరోధించే నిమిత్తం మామ్యూలా అనే తైవాన్ వాహక నౌకను బ్రిటిష్ నౌకా దళం అటకాయించి, దారి మళ్లించటం గురించి బ్రిటన్ ప్రతినిధి లార్డు కారడాన్ స్మృతి ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు.

'మామ్యూలా పోర్చుగీసు మొజాంబిక్‌లోని బెయిరా రేవుకు వెళ్లే యత్నంలో ఉండగా నిన్న బ్రిటిష్ యుద్ధ నౌక 'బెర్విన్' దానిని అటకాయించి వేరుదారికి మళ్లించినట్లు బ్రిటిష్ రక్షణ మంత్రిత్వ శాఖ రాత్రి ప్రకటించింది.

ఆ సమాచారం అధికారరీత్యా తమకు అందడంతోటే లార్డు కారడాన్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు టెలిఫోన్ చేసిచెప్పారు. భద్రతామండలి మొన్న బ్రిటన్‌కు ఇచ్చిన అధికారరీత్యా ఈ చర్య తీసుకోబడింది.

'బెర్విన్' లోని బ్రిటిష్‌నౌకా దళ సిబ్బందిలో కొందరు 'మామ్యూలా' నౌక మీదికి వెళ్ళటం కూడా జరిగింది. వారు ఆ నౌక మీదనే వున్నారనీ, అది రక్షణాభిముఖంగా ప్రయాణం ప్రారంభించిన తర్వాత కూడా 'బెర్విన్' దాని వెంట ఉన్నదనీ బ్రిటన్ రక్షణశాఖ ప్రకటించింది. బ్రిటిష్ నౌకాదళం చర్యకు 'మామ్యులా' మంచి ప్రతిఘటన ఏమీ రాలేదట.

బెయిరాకు దక్షిణాన సుమారు 240 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ అక్రమ నిరంకుశ అటకాయింపు చర్యను పురస్కరించుకొని బ్రిటిష్ నౌకా దళంపై న్యాయశాస్త్ర రీత్యా చర్య తీసుకోబోతున్నట్లు 'మామ్యులా' యాజమాన్యంవారు ప్రకటించారు. ఏథన్స్‌లోని తమ లాయర్లకు ఈ విషయమై తెలియజేయటం జరిగిందట.

బెయిరా రేవులో 'మామ్యూలా' ప్రవేశానికి సముద్రం అనుకూలంగా కుదన్నట్లు తెలిసి కూడా బ్రిటిష్ యుద్ధ నౌక ఈ చర్యకు పాల్పడిందని వారు అన్నారు.

రొడీసియాకు నూనె చేరకుండా దిగ్బంధం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను బ్రిటిష్ ప్రధాని విల్సన్ మ్యూటెక్సుడు తెలుసుకుంటున్నారు. శ్రీ విల్సన్ ఇప్పుడు వారాంతపు ఆటవిడుపుకై సిల్లీ దీవిలో ఉన్నారు. 'మామ్యూలా' ఎక్కడికి పంపాలో ఆయన ఇంకా ఉత్తరువు చేయలేదు.

రొడీసియాకువెళ్లే సరకులేదనిప్రకటిస్తేతప్ప తైవాన్ నౌకనూ ఇక బ్రిటన్ వెయిరాకేవుకు పనిస్తదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇదివరకే బెయిరా చేరిన 'టోవాల్' అందులోని సరుకును దింపినట్లయితే ఇవతలికి రావడంతోటే అరెస్టు చేస్తారనీ సరుకుతోనే బయటకువస్తే దాని ప్రయాణాన్ని కొనసాగనిస్తారనీ తెలిసింది.

ఈ రెండు నౌకలూ గ్రీసుదేశస్థులకు చెందినవే! రెండూ రొడీసియాకు నూనెను చేరవేసేందుకు బాడుగకు కుదుర్చుకోబడినవాయి. గ్రీసు ప్రభుత్వంమాత్రం భద్రతామండలి తీర్మానానికి అనుకూల వైఖరిని వెల్లడించింది.

బెయిరాగుండా నూనె రొడీసియాకు పోయేందుకు అనుమతిస్తున్న పోర్చుగల్లు మండలి తీర్మానంపై ఇంకా ఏ అభిప్రాయం వెల్లడించలేదు. తీర్మానం పూర్తి పాఠాన్ని చూసిగాని ఏమీ చెప్పజాలనని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

బ్రిటన్లో కన్సర్వేటివ్ పక్షంవారు, ఈ పరిణామాలను పురస్కరించుకొని, రొడీసియా విషయంలో ఏ రూపంలోగాని బలప్రయోగం జరిగితే ప్రమాదం కలుగుతుందని హెచ్చరించారు.

దక్షిణ వియత్‌నాం

అంతర్యుద్ధ పరిస్థితి వైదొలగిన సూచనలు

దానాంగ్‌లో ఉద్రిక్తత తగ్గుదల:

ప్రతిపక్షాలతో జనరల్ దిన్హ్ సంప్రతింపులు

దవాంగ్, ఏప్రిల్ 11: దక్షిణ వియత్‌నాంలో కేంద్ర ప్రభుత్వ సైనికులకు, స్థానిక సైనికులకు మధ్య అంతర్యుద్ధం చెలరేగగల పరిస్థితి వారంరోజుల తర్వాత తొలగినట్టు ఉత్తరప్రాంతంలోని దవాంగ్ పరిస్థితిని బట్టి తెలుస్తున్నది.

స్థానిక సైనికులు రోడ్లపై పెట్టిన అవరోధాలను కేంద్ర సైనికులు తొలగించారు. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి సైగాన్‌లోని కేంద్ర సైనిక ప్రభుత్వం 1500 నావికులను పంపించిందని తెలియగానే స్థానిక సైనికులు గడచిన సోమవారం తొందరతొందరగా అడ్డుపేశారు. కాని, నావికుల నగరం వెలుపలవున్న విమానాశ్రయం ఎల్లలు దాటి బైటికి రాలేదు.

ఉత్తరప్రాంతానవున్న దాంగ్ మొదలయిన నగరాలు రిడచిన నెల రోజులుగా జరిగే ప్రతికూల ప్రదర్శనాలకు ప్రధాన కేంద్రాలు, సైనిక పరిపాలన అంతమై, పౌర పరిపాలన ఏర్పడాలని ఈ ప్రదర్శకులు కోరుతున్నారు. 600 మంది వియత్నాం నావికులను కోస్తా రక్షణకోసం దక్షిణ ప్రాంతాలకు పంపడంతో తొలిసారిగా 'కొంత ఉద్రిక్తత తగ్గింది.

ప్రభుత్వ ప్రతికూల ప్రదర్శకులతో చేరిన స్థానిక సైనికులు నిన్నరాత్రి, ఇవాళ తమ స్థావరాలకు వెళ్లిపోయారు.

ఇక్కడి పరిస్థితి అనుకూలం కావడం వల్ల సైగాన్ పరిస్థితికి ఎంతవరకు ప్రయోజనకరమో ఇంతలోగా చెప్పలేము.

సైగాన్‌లో బవుద్ధనాయకులు, సైనిక ప్రభుత్వం వైదొలగకపోతే ఘోరమైన అంతర్యుద్ధం జరుగుతుందని హెచ్చరించి ఉన్నారు. పౌర ప్రభుత్వం నెలకొల్పుతానని హామీనిచ్చిన సైనిక ప్రభుత్వం తన మాట నిలుపుకోవలేకపోయినందున భవుద్ధమత పీఠాధిపతులు ఎయిర్‌వైస్ మార్షల్ ఎన్‌గుయన్ కాకై ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించారు.

పరిస్థితి శాంతించడంవల్ల దవాంగ్ నుంచి ఖాళీ చేసి కెళ్లిన అమెరికా పౌరులు మరల తిరిగివస్తున్నారు.

దావాంగ్ ప్రధాన కార్యాలయంగా ఉత్తర ప్రాంత సైనిక మండలానికి సైనాధిపతిగా నియమితుడైన లెఫ్టినెంట్ జనరల్ టాన్ థాట్ జనరల్ టాన్‌కోట్ దిన్హ్ నిన్న అధికార స్వీకరణ తర్వాత ప్రతిపక్ష నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపారు.

పాకిస్తాన్‌కు చైనాటాంకులు

భారత ప్రభుత్వం అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: పాకిస్తాన్‌కు 59 టాంకులను చైనా సమ్మయి చేయడం ఆ రెండుదేశాలు కలిసి భారతదేశంపై వ్యతిరేకంగా కట్టుకున్న వేస్తానికి ఇంకో గుర్తుగా భారత ప్రభుత్వం భావిస్తున్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ గుల్‌హసన్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నదని కూడా ఆయన వ్రాతపూర్వకంగా ఇచ్చిన ఈ సమాధానంలో పేర్కొన్నారు.

దేశరక్షణ నిబంధనలు

ముఖ్యమంత్రుల వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ఇటీవల దేశంలో పలుచోట్ల అల్లర్లు, దౌర్జన్యాలు, ప్రదర్శనలు జరిగిన కారణంగా రక్షణ నిబంధనలను తొలగించటం మంచివని కాదని పలువురు ముఖ్యమంత్రులు అభిప్రాయ పడినట్టు తెలుస్తున్నది.

వీరు నిన్న ప్రధానిని వేర్వేరుగా కలుసుకుని ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

రక్షణ నిబంధనలను ఇప్పట్లో తొలంగించటం యిష్టంలేకపోయినప్పటికీ వాటిని అతి జాగరూకతతో ప్రయోగించాలనే విషయాన్ని యించుమించు ముఖ్యమంత్రులంతా అంగీకరించారు.

ఆహార సమస్యపైమాత్రమే ఇక్కడ ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. అందువల్ల అత్యంతవసర పరిస్థితి, భారత రక్షణ నిబంధనలకు సంబంధించిన సమస్యను గూర్చి చర్చించటానికి వీరు త్వరలో మళ్లా ఢిల్లీలో సమావేశం కావచ్చును.

అత్యవసర పరిస్థితి నిబంధనలను ప్రభుత్వంలో మామూలు అంశంగా ఉండిపోనివ్వరాదని శ్రీమతి గాంధి అన్నట్టు తెలుస్తున్నది. ఇలా జరిగితే 'యథార్థమైన అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఆ పరిస్థితిని ఎదుర్కోవటానికి ఏమీ మిగలదని ఆమె అన్నారు.

క్రమేపీ అత్యవసర పరిస్థితిని తొలంగించటానికి ప్రధాని ఆకాంక్షిస్తున్నారు. ఇందుకు అనేకమందిముఖ్యమంత్రులు సమ్మతులనుచూపినట్టు తెలుస్తున్నది. అయితే ఈ విషయమై తుదినిర్ణయం జరిగేలోగా ప్రస్తుతం రక్షణ నిబంధనలను పర్యవేక్షిస్తున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను ఎదుర్కోవటానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయమార్గాలను కనుగొనవలసి ఉన్నదని వారు అంటున్నారు.

ఈ సమస్యలన్నింటిలో అతి ముఖ్యమైనది ఆహారానికి సంబంధించిన సమస్య. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తదితర రాష్ట్రాలలో ప్రభుత్వం గుత్త పద్ధతిని ఆహార ధాన్యాల సేకరించే ఏర్పాటును ప్రవేశపెట్టింది. రక్షణ నిబంధనలు లేని పక్షంలో ఈ కార్యక్రమానికి అవరోధం కల్గించటానికి పూనుకున్న శక్తులను అదుపులో పెట్టడం కష్టసాధ్యమైపోతుంది.

ఈ విధంగానే బహిర్గత ధాన్యాల రవాణాపై ఆంక్షలు ఉన్నాయి. కొన్ని వస్తువుల అమ్మకంపై ఆంక్ష వున్నది. ఈ ఆంక్షలను వుల్లంఘించే వారిని శిక్షించటానికి ప్రభుత్వానికి అంతర్గత పరిస్థితి అధికారాలు లేనిపక్షంలో ఈఆంక్షలనుఅమలులో పెట్టడం సాధ్యంకాదు.

సేలం, హోస్పేట, విశాఖపట్నం మూడు చిన్న ఉక్కు ఫ్యాక్టరీలు

కేంద్రానికి శ్రీ భక్తవత్సలం ప్రతిపాదన:

రెండు మూడు మాసాల్లో నిర్ణయం

మద్రాసు, ఏప్రిల్ 11: సేలం, హోస్పేట విశాఖపట్నం వద్ద మూడుచిన్న తరహాఉక్కు ఫ్యాక్టరీలను స్థాపించ వలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి సూచించి ఉన్నానని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం తెలియజేశారు.

ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన్న మీదట యీ మధ్యాహ్నం లుక్కడికి తిరిగివచ్చి నప్పుడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

మైసూర్, ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా యిందుకు సుముఖంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రెండుమూడు మాసాల్లో వెలువడవచ్చునని తాను భావిస్తున్నానన్నారు.

భారత రక్షణ నిబంధనల రద్దు సంగతిని ఒకప్రశ్నకు సమాధానం యిస్తూ, దేశానికి ప్రమాదం యిందా లేదా అనేదే ప్రశ్న. కాబట్టి దీనిని యిప్పుడు రద్దు చేయటం మంచిదికాదనీ ఆయన తెలిపారు. ఎప్పుడో యీ నిబంధనలను ఉపయోగించవచ్చునే భయానికి అవకాశం ఉన్నట్లు ఈనాడు భావించటం లేదన్నారు.



ఈ నెల 9 వ తేదీన ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో హాజరైన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నాయక్.

కృష్ణా గోదావరీ నదీజలాలపై చర్చలు

కోయనా ప్రాజెక్టు, ఏప్రిల్ 10: మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ప్రతినిధులు ఈనెల 26 వ తేదీన బొంబాయిలో సమావేశమై కృష్ణా గోదావరీ నదీజలాల వినియోగంగురించి చర్చిస్తారు. మహారాష్ట్ర ప్రభుత్వం నదిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ నిన్న ఇక్కడ తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కోయనా ప్రాజెక్టు ప్రాంతంలో కోయనా ప్రాజెక్టు రెండవ దశకు నిన్న ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో పైన పేర్కొన్న విధంగా అన్నారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

హైదరాబాద్, ఏప్రిల్ 11: పశ్చిమగోదావరి జిల్లాలో ఈనెల 1 తేదీనాటికి నాగార్జునసాగర్ జలవిద్యుత్‌కేంద్రం నుంచి ప్రసరమయిన విద్యుచ్ఛక్తి 352 పట్టణాలకు గ్రామాలకు, పారుదలపంపు సెట్లకు సప్లయి చేయబడి వున్నది.

దాన్యాలకు రెండు ధరలు: కనీసపు ధర, కొనుగోలు ధర

ఢిల్లీ సమావేశంలో చర్చకు వచ్చిన వైనం: సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

ధాన్యాలకు రెండురకాల ధరలు వుండాలని, ఒకటి కనీసపు ధర, రెండవది కొనుగోలు ధర వుండటం అవసరమని ఢిల్లీలో జరిగిన చర్చలలో భావింపబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇందులో ఒక ధరను, ఉనగా కనీసపు ధరను ఊడ్చులకు ముందుగానీ, రెండవ ధరను, అనగా కొనుగోలు ధరను కోతల ముందుగాను ప్రకటించాలని జరిగిన చర్చలలో సర్వసాధారణంగా అందరూ భావించారని ఆయన చెప్పారు.

ధాన్యాలకు గిట్టుబాటు ధరలను నిర్ణయించడం విషయంలో కేంద్రం కొంత ఉదారంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రులు కోరినట్లు ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

వచ్చే సంవత్సరం అధిక ఫలసాయం వంటల కార్యక్రమం నిర్వహణకుగాను 2 లక్షల టన్నులు ఎరువులు దిగుమతిచేయబడగలవని ఆయన చెప్పారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఎరువులు, క్రిమిసంహారకాలు సరఫరా విషయమై నిర్ణయాలు జరిగాయని చెప్పారు.

కేంద్రంలో వున్నట్లుగానే సమాజవికాస సహకారశాఖలను వ్యవసాయశాఖలో భాగాలుగా చేయాలన్న సూచన పట్ల ముఖ్యమంత్రులలో ఏకాభిప్రాయం కన్పించలేదని చెప్పారు.

ముఖ్యమంత్రులకు ప్రధాని విందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఢిల్లీకి వచ్చిన రాష్ట్ర మంత్రులకు నిన్న విందు చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ దేశీయాంగశాఖామంత్రి శ్రీ నందా విందుకు వచ్చారు.

ఈ సందర్భంలో దేశ రాజకీయ పరిస్థితి పైన: రాష్ట్ర సమస్యలను గురించి ఇష్టాగోష్ఠి సమీక్షించడం జరిగిందని తెలుస్తున్నది.

భారత-నేపాల్ చారిత్రక మైత్రి

ప్రధాని థాపాకు స్వాగతమిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: నేపాల్ ప్రధాని శ్రీ సూర్య బహదూర్ థాపా సతీసమేతంగా నేడు వుదయం ఇక్కడికి వచ్చారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాలం విమానాశ్రయంలో వారికి స్వాగతమిస్తూ, భారత నేపాల్ దేశాలకుగల చరిత్రాత్మకమైన మైత్రినిగురించి ప్రస్తావించి వారిఆగమనం ఉభయ దేశాలమధ్య సహకారాన్ని దృఢతరం చేయగలదనే ఆశాభావం వెల్లడించారు.

శ్రీ థాపా 17 రోజులపాటు భారతదేశంలో వుంటారు. ఆయన భారత సంధాని పూర్వక స్వాగతానికి, ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఉభయదేశాల ఉమ్మడి శేయస్సుకు సంబంధించిన విషయాలను, ప్రధాన అంతర్జాతీయ సమస్యలను తన నాయకత్వాన చర్చించడానికి తనకు అవకాశం కలిగినందుకు తను చాల సంతోషిస్తున్నానని అన్నారు.

భారత నాయకులతో నా ఉద్రిక్తమైన పరిచయాలు పెంపొందించుకోవడానికి తను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

BOOKS & PERIODICALS

"Account Test—(Andhra Pradesh) Questions / Answers & Summaries are available for Parts I, II Executive officers, P. W. D., & Zilla Parishad Tests. Apply to: Account Test Institute, Madras—8"

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 3/- Model Letter Writer & Business Correspondence Rs. 2-50. పోస్టేజి అదనం.

A. S. MONEY & CO, (A.P.), 24, Veerasami Pillai St, Madras-1.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలోని విద్యుచ్ఛక్తి వాడకందార్లకు నోటీసు

మాచింగ్‌పవర్‌హౌస్‌వద్ద నీటిఎద్దడి వివరితమైనందున శ్రీ కాకుళం, విశాఖపట్నం, మరియు తూర్పుగోదావరిజిల్లాలలో ఈక్రింద ప్రాంతాలలో సరఫరాచేయుచున్న పవర్‌ను వెంటనే తగ్గించవలసిన పరిస్థితి నిరీక్షించి తెలియజేయుటకు చింతించుచున్నాము.

షెడ్యూలు I లో చూపబడిన ప్రాంతములు తప్ప యీ ప్రాంతంలోని గ్రామము అన్నింటికి 12 మరియు 22 గంటల మధ్య ప్రతిదినము సరఫరా వుండదు.

షెడ్యూలు—I

శ్రీకాకుళంజిల్లా : శ్రీ కాకుళం, గరివిడి, ఆమదాలవలస, బొబ్బిలి, పార్వతీపురం, పెద్దాపురం మరియు పాలకొండ సబ్‌స్టేషన్లు.

విశాఖపట్నంజిల్లా : విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, చోడవరం, నరసీపట్నం, ఎల్లమంచిలి.

తూర్పుగోదావరిజిల్లా : తుని, రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, జిన్నూరు, రామచంద్రపురం, అమలాపురం మరియు విశాఖపురం.

పై షెడ్యూల్ (1) లో తెలిపిన వాడుక దార్లందరికి అత్యవసర సర్వీసులు మినహాయించి 7 గంటలకంటే 9 గంటలవరకు పవరు సరఫరా ఉండదు.

9 గంటలు 12 గంటలమధ్య ముఖ్యమైన హెచ్. టి. వాడుకదార్లు ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ కోసం అనుమతిచ్చిన సాధారణ శక్తికి అంతరాయము కలుగకుండునట్లు కనీస అవసరమగు శక్తి విద్యుత్తును వాడుకొనవలెను.

పవర్ పరిస్థితి అంతకన్నా క్షీణించినందున కోత పరిస్థితి కలదు. అవకాశము కలదు.

విద్యుచ్ఛక్తి వాడుకదారులందరు పై పరిస్థితి వివరితమును, పవర్ లభించగల సమయమును గుర్తుంచుకొని ఈ విషయంలో తమ పూర్తి సహకారము తిరిగి పర్యములువేసి సరఫరాచేయు పవర్‌ను నిర్దిష్టమగునంతవరకు ఆదరించవలసిన మా విన్నపము.

(సం) టి. ఎల్. స్వామి,
మానేజింగ్ ఇంజినీర్ (ఆపరేషన్)
విశాఖపట్నం.

ప్రకటన

నేషనల్‌సీడ్స్ కార్పొరేషన్‌వారు ఈదిగువ తెలియ పరచిన కేంద్రములలో అందరు సర్టిఫైడ్ క్లాసులమండి 'టైచుంగ్‌నేటివ్—1. విత్తనము ఎగ్రిమెంటులోని క్లాజు 4 (బి) ప్రకారం టైచుంగు నేటివ్—1 విత్తనము కావ్యంత కర్చులపాట ఆయా కేంద్రములలో అందజేయ ఏలయును.

అందజేయునప్పుడు ఈ దిగువ షరతులు పాటింపవలయును.

1. విత్తనములు 14 శాతముకంటె ఎక్కువలేమ ఉండరాదు. అంతకంటె ఎక్కువ యున్న యెడల తేమబట్టి తూకము తగ్గింపబడును.

2. విత్తనములో పాటు మా ఇన్స్పెక్టర్లవద్ద నుండి మీపొలములు పరీక్షించిన కాగితము మహాదవ నకలు లేవలసి యుండును.

3. మీకు యిచ్చిన గోవెనంచుల రసీదు అరమముగా మిగిలియున్న గోవెనంచులు కూడ లేవలసి యుండును. లేనిచో వాని బాపతు పైకము మినహాయించబడును.

4. కొంత తూకము సరిగా యుండవలెను. అనగా ధాన్యపుమూటా అన్నికొంతలు సరియైన తూకమునకు రావలెను. తప్ప ధాన్యముగాని, లేక ధాన్యముగాని ఉన్నయెడల కొంతకు సరియైన తూకముగాదు. ఇవి రాని సందర్భములో కూడా సరియైన తూకమునకు బాగు చేయించి పుచ్చుకోబడును.

5. విత్తనములు స్వచ్ఛత చాలాముఖ్యము ఇచికూడా ఆఖరి సమయములో కేళీలు అని లేకుండా చూచుకొనెదము. కేళీలు మీ ఎగ్రిమెంటులో తెలియజరచిన వానికన్న ఎక్కువ యున్నయెడల విత్తనము అంగీకరింపబడదు. దాని సరిచేసే విధానములేదు. తైచుంగ్ నేటివ్—1 నమ్మలుచేసే రైతులోదరులందరు పై విషయములను గుర్తించుకొని ధాన్యముకొలతలు, మర్పులు ఆరవేయుటలో జాగ్రత్త పెట్టుకొని తమరు చేసుకొన్న ఎగ్రిమెంటు ప్రకారము విత్తనము అందింప వలయును.

ముఖ్యమైన సంగతి ఏప్రియల్ 30వ తారీఖులోపల రైతులు ఎంత టైచుంగ్‌నేటివ్ విత్తనము తెల్పిన అంత విత్తనము పుచ్చుకొనుటకు సిద్ధముగా నుంటిమి. అంతవరకు ఎకరమువ 1టన్ను అనే నియమము సవరింపబడినది.

కొత్తఖాళీ గోనె సంచులు ఈ దిగువ తెలియపరచిన నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఇన్‌స్పెక్టర్లవద్ద నుండి తమతమ బ్లాకులనుండి పుచ్చుకొన వచ్చును.

1. తాడేపల్లిగూడెం..... డి. వి. కె. శర్మ
2. మార్టేరు ..... వి. శంకరన్.
3. తణుకు ..... వి. సామసుందరరావు.
4. ఆచంట ..... గుమ్మడి కొండయ్య.
5. భీమవరం ..... ఎమ్. ప్రతాపరావు.
నర్సాపురం ..... ఎమ్. నాయర్.

(సం) గూడూరు వెంకటావధాని,
తైచుంగ్ నేటివ్—1,
పశ్చిమగోదావరి.

మార్కెట్‌దరలు

హైదరాబాదు

హైదరాబాదు, ఏప్రిల్ 11 : శ్రీ కొలూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్లజొన్నలు	
2. కప్పి జొన్నలు	
3. పచ్చజొన్నలు	
4. మక్కలు	100/124
5. కందులు	84/90
6. శెనగలు (పప్పు)	78/81.50
7. పెసలు	93/97
8. మినుములు	82/85
9. అలసంద	
10. ఆవులు	115/116
11. ఉలవలు	66/68
12. తెల్ల నువ్వు	42/50
13. మిర్చి	300/340
14. చింతపండు	120/180
15. ఎర్ర గడ్డ	14/21.00
16. గోధుమలు	120/134
17. ఎర్రగోధుమలు	110/120
18. మక్కగోధుమలు	118/122
19. కుసుమలు	102/108
20. నువ్వులు	195/205
21. ఇలాతిపలుకు విత్తు	138/154
22. ఇలాతిపప్పు పెద్ది	202/208
23. ఆముదాలు	119/121
24. పత్తిగింజలు	72/75
25. మంచిమాని	38.75
26. పెద కందిపప్పు	112/116
27. చిప్పకందిపప్పు	100/104
28. మినపప్పు	106/108
29. పెసరపప్పు	125/128
30. తువ్వపప్పు	
31. పిరిశనగపప్పు	100/105
32. అలసందపప్పు	
33. ధనియాలు	255/265
34. ఇలాతికాయ	120/180

పెండి మార్కెట్

హైదరాబాదు, ఏప్రిల్ 11 : నమ్ముదాల రామపులుగారి చంద్రయ్య పెండి బంగారం—(72 కిలో గ్రాముల బస్తా) రు. 40.00

క్రీడారంగం:

బొబ్బిలి కుమారరాణికి మదరాస్ టెన్నిస్ మహిళల సింగిల్స్ బిరుదు

మదరాస్, ఏప్రిల్ 11 : మదరాస్ క్రికెట్ క్లబ్ టెన్నిస్ టోర్నమెంటు మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో బొబ్బిలి కుమారరాణి, కుమారి ఎల్. రమణాథన్‌ను సరసరి సెట్లతో (6-3 1 6-2) వోడించి బిరుదు సాధించారు.

నిన్న సాయంత్రం చేపాక్‌వద్ద జరిగిన పోటీలలో టి. బాలచంద్రన్ నాన్ మెడలిస్టు ల సింగిల్స్ కప్పును గెల్చుకున్నారు. బాలచంద్రన్ 6-0, 6-3 సరసరి సెట్లతో ఎస్ విశ్వనాథన్‌ను వోడించారు.

పురుషుల సింగిల్స్ పోటీలలో రబీ వెంకటేశ్ సరసరి సెట్లతో ఏ. అమృతరావును వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇంకో సెమీ ఫైనల్‌లోని వి. శ్రీదేవన్‌పై గెలుపు సాధించిన బి. ఎం. బాలసుబ్రహ్మణ్యంతో యీయన ఫైనల్ ఆడుతారు.

బొబ్బిలి కుమార రాణి తనకంటె చిన్న దైన కుమారి రామనాథన్‌కు వోడించటానికి ఆట్టే శ్రమపడవలసిన అవసరం లేకపోయింది. కుమారరాణి మొదటి రెండు గేములు గెలుచు కొన్న తరువాత కుమారి రామనాథన్, బాగా శ్రమచేసి, ఆమెతో సమ ఉజ్జీ అయినారు. స్కోరు 3-3 అయ్యేవరకు ఆమె అదే పట్టుదలతో ఆడారు. ఆ తరువాత కుమార రాణి విజృంభణ ముందు ఆమె నిలవలేక పోయారు.

భారతలాన్ టెన్నిస్ సూతన పాలకవర్గంలో ఎం. ఆర్. అప్పారావుకు స్థానం

మదరాస్, ఏప్రిల్ 11 : అఖిల భారతలాన్ టెన్నిస్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో తెఫ్ వెంట్ కర్నల్ గొడవర్మరాజా (తేళ) అధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

నిన్న నగరంలో జరిగిన సూతన కార్యవర్గ ఎన్నికలలో ఆర్. కె. ఖన్నా (ఢిల్లీ) గౌరవ కార్యదర్శిగాను, శ్రీ బి. ఆర్. కపిసీపతి (మైసూర్) గౌరవ శాఖాధికారిగాను ఎన్నిక అయినారు.

అన్ని స్థానాలను తీవ్రంగా జరిగిన యీ పోటీలలో దాదాపు కార్యవర్గ స్వరూపమే మారిపోయింది.

కొత్తగా వచ్చిన ఉపాధ్యక్షులలో ఆంధ్రప్రదేశ్ క్రీడల సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉన్నారు.

కార్యవర్గ సభ్యుల్లో హైదరాబాద్‌కు చెందిన శ్రీ ఎన్. రామారావు ఉనారు.

వింబుల్‌డన్ పోటీలు భారతజట్టులో ఎస్.పి.మిశ్రా

లండన్‌లోని వింబుల్డన్‌వద్ద జరుగుతున్న అఖిల ఇంగ్లీషు లెన్నిస్ ఛాంపియన్ షిప్

(7 వ కాలం చూడుడు)

ఆలూరులో బాలికల హైస్కూలు స్థాపనకు కృషి

హయ్యర్ సెకండరీ స్కూలు వార్షికోత్సవంలో సూచన

ఆలూరు, ఏప్రిల్ 8: జిల్లాపరిషద్, హయ్యర్ సెకండరీ స్కూలు 22 వ వార్షికోత్సవము మొన్న జరిగినది. ఉదయము పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. అబ్రహామ్ జాతీయ పతాకమును ఎగురవేసి వార్షికోత్సవముల విశేషమును గూర్చి ఉపన్యసించారు. తరువాత విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపకము జరిగినది.

సాయంకాలము స్కూలు ఆవరణలో జరిగిన సభకు దాదాపు మూడువేల మంది పురజనులు వచ్చినారు.

కర్నూలు జిల్లాపరిషత్ వైస్ చేర్మన్ శ్రీ బి. యస్. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ప్రధానోపాధ్యాయులు పాటశాల వివేదికను చదివారు. శ్రీ కె. సి. తిమ్మారెడ్డి ప్రారంభోపన్యాసము చేయుచు, ప్రతి హైస్కూలు నందును, వ్యవసాయ విషయము అనివార్యముగా బోధింపబడుట, యుక్తమనియు, రైతులు భూరి విరాళములు నిచ్చి పాటశాలలను ప్రోత్సహింపవలెననిచెప్పారు.

అధ్యక్షులు, కర్నూలు జిల్లాపరిషత్ విద్యాభివృద్ధి విషయముగా చాల శ్రద్ధ కలిగి యున్నదనియు, రాబోవు జూన్ నెల నుండి జిల్లాలో వాలుగుచోట్ల వయోజనుల కొరకు రాత్రి హైస్కూళ్లను ప్రారంభింపనున్నదనియు, విద్యార్థుల సంఖ్య ప్రోత్సాహకరముగా నున్నయెడల 67 నుండి ఆలూరు నందు కూడ రాత్రి హైస్కూలు స్థాపింపయత్నించెదమని చెప్పారు. స్థానిక ప్రముఖులు ముందరజచేసి, బాలికల హైస్కూలునకు విరాళమిచ్చిన యెడల యీ సంవత్సరము నుండియే ప్రారంభింపగలమని హామీ ఇచ్చారు.

పిమ్మట పరిషత్తు కార్యదర్శి శ్రీ ముదివర్తి సత్యనారాయణ, డిప్యూటీ సెక్రటరీ శ్రీ రామచంద్రపిళ్లై ప్రస్తుత విద్యావిధానమును వివరించి పాటశాలల వార్షికోత్సవములను జరుపు విధానమును ఇకమీద పరిషత్తే నిర్వహించగలదనీ ఆ పదతుల ప్రకారమే వార్షికోత్సవములు జరుపవలసి యుండునని చెప్పారు. సభలో సి. యస్. టి. లేడీ మిషనరీ ఇన్ బెండింగ్‌గారు కూడ పాల్గొన్నారు.

ఆలూరు పంచాయతీ సమితి అధ్యక్షులైన శ్రీ పి. లింగారెడ్డి మాట్లాడుతూ ఆలూరులో బాలికల హైస్కూలు స్థాపించు విషయమున తాము అన్నివిధములుగ తప్పక ప్రయత్నించెదమని హామీ యిచ్చారు.

తరువాత ఆటపాటలలోను, ఇతర పోటీలలోను గెలిచినవారికి బహుమతుల పంపకము జరిగినది.

వివోద ప్రదర్శనములు జరిగిన పిమ్మట జాతీయ గీతముతో సభ ముగిసినది.

ఫీల్డ్ లేబర్ సొసైటీలస్థానే సహకార వ్యవసాయ సంస్థలు

ప్రభుత్వంచే కొత్త ఉద్యమం

(శ్రీయ విలేకరి)

బందరు, ఏప్రిల్ 8 : "దివితాలూకాలోని లంకభూముల ఏక్ సాలు లీజు ఇచ్చే పద్ధతి అచరణయోగ్యంకాదు. కనీసం 5 సం. రాలైనా లీజిస్తేనే అవసరం, సూక్ష్మదృష్టి సందర్భమైన వ్యవహారసరళి సమస్యయానికి అక్కడి కక్కడే చర్యలు తీసుకునేందుకు అనుగుణ వ్యవసాయ, పబ్లికువర్క్స్, రెవిన్యూ సహకారశాఖ శాఖలు, కలెక్టరు అజమాయిషీ క్రింద ఏర్పడి పనిచేయుటం అవసరం, అటవీ శాఖ క్రింద నిరుపయోగంగా ఉన్న వేలాది ఎకరాలు, దేవాదాయాల భూములుకూడా ఈ కొత్త పథకంక్రింద చేలుపొందగలవని" నేడిక్కడ సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు కార్యాలయంలో జరిగిన బందరు, దివితాలూకా ఫీల్డు లేబరు సహకార సంఘాల ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ మండలి వెంకటకృష్ణారావు (జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు) చెప్పారు.

సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రారు శ్రీ కె. సూర్యనారాయణ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూలాంఛనాలు చెప్పారు.

"ఫీల్డు లేబరు సహకార సంఘాల స్థానే సహకార ఫార్మింగు సంఘాల స్థాపనకు ఒక పథకం అమలుజరుపనున్నారు, ఏప్రిల్ 16న ఈ ఉద్యమానికి కొనసీమలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ పథకం క్రింద ప్రతి సొసైటీకి ఒక గుమాస్తా, బీదభత్యాలు పేరు ధనంతోసహా రు. 1250 లు ప్రభుత్వం ప్రాథమిక ఖర్చుల క్రింద ధన సహాయం చేస్తుంది. ఇతర ఆర్థికి సదుపాయాలుకూడా సెంట్రల్ బ్యాంకులు ప్రభుత్వం పోలీసుపటంద్వారా అందజేసే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పథకంక్రింద నమిష్టి వ్యవసాయం మనకు కొత్తకాదు. నమిష్టి కుటుంబ గ్రామంలో సహజీవనం పరస్పర సహకారం అనాదినుండి మనకు అనుభవంలోని విషయమే. ఇతర రాష్ట్రాల్లోని రైతులు ఈ పథకంద్వారా వచ్చే ప్రయోజనాలను గుర్తించటం జరిగింది. స్వేచ్ఛలేని రైతాంగానికి ఇది ఒక వరప్రసాదం".

"పాత పద్ధతిని భూమి సంజారైన వెంటనే పెట్టుబడులకుగాను కొంత భూమి చేతులు మారడం, కంకిచేయక ముందే సంట కుదువ పెట్టటంలాంటివి అవసరములేదు. మధ్యదళారులకు స్థానం లేకుండా డిప్యూటీ రిజిస్ట్రారే ఇప్పుడు బాధ్యత తీసుకోవాలి."

(ప్రారంభంలో డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎ. శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, "ఈ జిల్లాలో కాగితాలమీద 200 ఫీల్డ్ లేబర్ సహకార సంఘాలున్నాఇందులో సరిగ్గా పనిచేస్తున్నవి 40కి మించిలేవు. తూర్పు గోదావరిజిల్లా కోనసీమలో ఈ సంఘాలను ఫార్మింగు కోఆపరేటివ్ సొసైటీలుగాపరివర్తనచెందించటంలోజాయింట్‌రిజిస్ట్రారు, మంత్రిగారి ప్రోత్సాహంతో ఈ ఉద్యమ వ్యాప్తికి కృషిచేస్తున్నారని" చెప్పారు.

ఈ పథకంక్రింద కోనసీమలోని పనిచేస్తున్న సబ్—రిజిస్ట్రారు శ్రీ కె. సత్యనారాయణ ఇలా చెప్పారు :

"ఆత్రేయపురం సర్కిల్‌లో 125 కలెక్టివ్ ఫార్మింగు సొసైటీలకు 7.20 లక్షల రూపాయలు పెట్టుబడిగా ఇచ్చారని, ఈ ఉద్యమం ఉత్సాహవంతంగా ముందుకు పోతున్నది. ఈ విషయంలో మంత్రి శ్రీ రామస్వామి ఎంతో కృషి చేస్తున్నారు. దీనికి అనుబంధ వృత్తులుగా పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం వగైరా పథకాలను గురించికూడా ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది" అన్నారు. శ్రీ వేమూరి నారాయణమూర్తిగారు డిపార్టుమెంటులు కల్పించే చిక్కులు లేకుండా పనులు జరిగేటట్లు ఆలోచించాలన్నారు.

శ్రీ బూరగడ్డ నిరంజనరావుగారు ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా ఒక ప్రాంతంలో ప్రారంభించి అనుభవంమీద విస్తరించాలి.

శ్రీ నవకా రామవయ్య రావులు ఇంకా మరికొందరుకూడా ఈ మహాసభలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

సమావేశానికి వచ్చినవారు ఈ పథకానికి సముఖత వెల్లడించారు.

అమలులోనున్న సొసైటీలనుండి పల్లం 50 ఎకరాలు మెరక 100 ఎకరాలు తగ్గని సొసైటీలను వెంటనే 23 పార్కులు సొసైటీలుగా మార్చుకు సహకారశాఖ వర్యులు తీసుకుంటున్నారు. జాయింటు రిజిస్ట్రారు శ్రీ సూర్యనారాయణ ఈ పథకం గురించి తాలూకాల్లో పర్యటిస్తున్నారు.

కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అటవీ సంపద చోరీ

తిరుపతి, ఏప్రిల్ 8: జిల్లా అటవీశాఖాధికారి శ్రీ కె. రాజశేఖరరెడ్డి ఫారెస్టర్ శ్రీ పి. పోలయ్య ఫారెస్టుగార్డు శ్రీయుతులు కె. శాంతిరెడ్డి, టి. పుల్లన్న, లతో కలసి కర్నూలు చిత్తూరు జిల్లాలలో ఆకస్మిక దాడులు జరిపి దొంగిలించబడిన కలప తదితర అటవీ సంపద రు. 5 వేలు విలువకు పట్టుకున్నారు. రిజర్వు అడవులలో చేస్తున్న 1250 మేకలను జప్తు చేసి వేశారు. మొత్తం రు. 12 వేలు రుసుము జుర్మానాల క్రింద వసూలు చేశారు. (స్వ.వి.)

తుమ్మకోట హైస్కూలు సారస్వత సంఘం చతుర్థ వార్షికోత్సవం

తుమ్మకోట, ఏప్రిల్ 10 : పల్నాడు తాలూకా తుమ్మకోట జిల్లాపరిషత్ హైస్కూలు సారస్వత సంఘ చతుర్థ వార్షికోత్సవము 1—4—66 శుక్రవారము మార్కెట్ కమిటీ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ జె. వాసిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వై. చన్నయ్యగారు పతాకావిష్కరణము గావించిరి. గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ దేవూరి వాగీశ్వరరావుగారు ప్రారంభోపన్యాసము చేసిరి.

శ్రీ వాగీశ్వరరావుగారు పాటశాల నిర్మాణావశ్యకతను గురించి ప్రజలకు వివరించగా కొందరు దాతలు వెంటనే 7 వేల రూపాయలు మేరకు విరాళములు ప్రకటించిరి. శ్రీ వాగీశ్వరరావుగారు భవన నిర్మాణమునకు గ్రాంటు రూపమున సాయము చేయుటకు వాగ్దానము చేసిరి. శ్రీ పి. వి. శర్మగారు విద్యార్థులు కర్తవ్యమును గూర్చి ఉపన్యసించిరి. విద్యార్థులకు బహుమతులు ప్రదానము గావింపబడెను. విద్యార్థులు ఆరాత్రి సాంస్కృతిక ప్రదర్శనములు నిర్వహించిరి. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అక్కిరాజు సచ్చిదానందరావుగారు వందన సమర్పణము గావించిరి. జనగణమనతో కార్యక్రమము సమాప్తమైనది.

అమ్మకము

పెరిలిన్ పాంటు గుడ్డలు (1.25 మీటరు) క్లియరెన్స్ అమ్మకము ధర రు. 15/- కి ఇవ్వబడును. రెండు పాంటు గుడ్డలు వివిధ రంగులలో రు. 25/- మూడు పాంటు గుడ్డలు వివిధ ఆకర్షణీయ రంగులలో రు. 35/- మాత్రమే. వి.పి.పి. ఛార్జీలు రు.2/-అదనం. ఈరోజే మీ ఆర్డర్లను పంపగోరడమైనది.

British Terylene Agency
(APT) Ajmeri Gate, Delhi-6

తుమ్మకోట హైస్కూలు సారస్వత సంఘం చతుర్థ వార్షికోత్సవం

తుమ్మకోట, ఏప్రిల్ 10 : పల్నాడు తాలూకా తుమ్మకోట జిల్లాపరిషత్ హైస్కూలు సారస్వత సంఘ చతుర్థ వార్షికోత్సవము 1—4—66 శుక్రవారము మార్కెట్ కమిటీ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ జె. వాసిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వై. చన్నయ్యగారు పతాకావిష్కరణము గావించిరి. గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ దేవూరి వాగీశ్వరరావుగారు ప్రారంభోపన్యాసము చేసిరి.

శ్రీ వాగీశ్వరరావుగారు పాటశాల నిర్మాణావశ్యకతను గురించి ప్రజలకు వివరించగా కొందరు దాతలు వెంటనే 7 వేల రూపాయలు మేరకు విరాళములు ప్రకటించిరి. శ్రీ వాగీశ్వరరావుగారు భవన నిర్మాణమునకు గ్రాంటు రూపమున సాయము చేయుటకు వాగ్దానము చేసిరి. శ్రీ పి. వి. శర్మగారు విద్యార్థులు కర్తవ్యమును గూర్చి ఉపన్యసించిరి. విద్యార్థులకు బహుమతులు ప్రదానము గావింపబడెను. విద్యార్థులు ఆరాత్రి సాంస్కృతిక ప్రదర్శనములు నిర్వహించిరి. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అక్కిరాజు సచ్చిదానందరావుగారు వందన సమర్పణము గావించిరి. జనగణమనతో కార్యక్రమము సమాప్తమైనది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7. ఆంగ్లంలో వార్తలు; ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

బుధవారం ఏప్రిల్ 13

హైదరాబాదు—ఎ

405.4 మీటర్లు

ఉ. 6—30 వందేమాతరం 6—45 భక్తిరంజని: నవగ్రహస్తోత్రం 6—55 సూక్తి ముక్తావళి 7—15 లలితసంగీతం కె. శేషభాయ్ 7—30 యామర్తి వరలక్ష్మి 7—45 జె. ఎస్. డామింగో: వయొలిన్ 8—15 సంకీర్తనం 8—30 చెక్ హాస్పిన్: క్లారినెట్ 9—00 వాతావరణ సూచన. 1—00 మహిళాసమాజం 2—00 బిలియర్డ్ 2—01 కన్నుడ శోతలకు: 2—20 జె. ఎస్. డామింగో: వయొలిన్.

సా. 5—30 స్థానికప్రకటనలు 5—35 లలిత సంగీతం 5—50 పద్యపఠనం 6—05 ప్రాంతీయవార్తలు (ఉర్దూ) 6—15 ప్రాంతీయ వార్తలు 6—25 ప్రసంగాంశం 6—30 (విజయవాడనుండి రిలే) 7—15 దీక్ష 7—25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7—30 చిత్రసీమ 7—45 కాలచక్రం: ముఖ్యాంశసంగ్రహం 8—00 (విజయవాడ నుండి రిలే) 8—30 సుగం సంగీత 9—30 11వ ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (ఉర్దూ) 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు—బి

కడప
(333.3 మీటర్లు)
విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 5—30 నుండి రా. 9—30 వరకు

(89.42 మీ)

ఉ. 6—30 ఎవరె 7—45 ప్రసార సమాప్తి 8—00 ఎవరె 9—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(42.02 మీ)

మ. 12—30 ఎవరె 2—00 వాతావరణసూచన 2—10 యామర్తి వరలక్ష్మి 2—30 ప్రసార సమాప్తి.

(60.12 మీ)

సా. 5—30 ఎవరె 7—15 ఎవరె 9—30 1వ ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (తెలుగు) 10—30 ఎవరె 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ. 6—30 వందేమాతరం 6—45 (హైదరాబాద్ నుండిరిలే) 6—55 సూక్తి ముక్తావళి 7—15 (హైదరాబాద్ నుండి రిలే) 7—30 సంగీత శిక్షణ 7—45 వేణువు నినాదవిద్వాంసుడు .

మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 (హైదరాబాద్‌నుండి రిలే) 2—00 వాతావరణ సూచన

సా. 5—30 స్థానిక ప్రకటనలు 5—35 (హైదరాబాద్‌నుండి రిలే) 6—05 వాద్య బృందం 6—15 ప్రాంతీయవార్తలు 6—25 ప్రసంగాంశం 6—30 వ్యావసాయిక విషయాలు 7—15 దీక్ష 7—25 మ్యూజికల్ ప్రకటనలు, విరామసంగీతం. 7—30 భారతదేశము రైల్వే అభివృద్ధి ప్రసంగం 7—45 లలిత సంగీతం 8—00 మంగళ కైశికి నాటిక 8—30 చిత్తరంజిని 9—30 హైదరాబాద్‌నుండి రిలే 9—45 అప్పుడువర్షాలి 1—35 ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ ఉ. 6— నుండి 11—0 వరకు మ. 12—00 నుండి 2—10 వరకు సా. 5—30 రా. 12—00 వరకు 60.98 మీ 6—30 నుండి 9—15 వరకు 41.90 మీ మ. 12—00 నుండి రా. 11—00 వరకు .

ఉ. 6—00 వందేమాతరం 6—05 కె. రంగోపాలన్, కె. ముత్తుకృష్ణన్ 6—35 వేటకార్యక్రమవివరణ, వాతావరణ సూచన 6—45 తుదిస్పీడల్ గల 6—55 ఆరుల్ వాక్కు 7—00 వాద్య సంగీతం 7—30 సంగీతామృతం 8—15 శాస్త్రీయసంగీతం 9—30 చిత్రగానం 9—30 టి. ఇ. విజయలక్ష్మి 10—00 కె. రాజగోపాలన్, కె. ముత్తుకృష్ణన్ 10—30 మధురగీతం 11—00 ప్రాంతీయశీంబిగల్.

మ. 12—00 కార్మికుల కార్యక్రమము 12—30 టి. ఇ. విజయలక్ష్మి 1—00 తిరుచ్చినుండి రిలే. 1—40 వాద్యగోష్ఠి

సా. 6—05 ప్రాంతీయశీంబిగల్ 6—15 శీంబిగకిరిప్పుగలి 6—20 చిత్రగానం 6—40 పాటుపోక్కు 6—45 కళ్లోల్లం రూపకం తమిళం (7—00 గీత మంజరి. 7—30 (తిరుచ్చినుండిరిలే) 8—00 (తిరుచ్చినుండి రిలే) 8—15 రేడియో శీంబిదిమల్ 8—30 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు 9—15 ప్రసంగం (తమిళం) 9—30 పదినాలుకండ్ల అకాశవాణి 10—30 చిత్రగానం 11—00 ఎస్. నరసింహులు 12—00 ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

(211.3 మీ)

ఉ. 6—00 ఎవరె 7—15 సంగీత మంజరి 7—30 ఎవరె

మ. 12—00 ఎవరె 1—00 పాశ్చాత్యసంగీతం 2—00 వాతావరణసూచన.

సా. 5—30 పాశ్చాత్య సంగీతం 6—05 ఎవరె 6—20 స్థానికప్రకటనలు 6—40 గాత్రసంగీతం 7—15 చిత్రగానం 7—30 గీతమాలిక 8—00 మంగళకైశికి నాటిక (తెలుగు) 8—30 వాద్యగోష్ఠి 9—45 గోటువాద్యం 10—00 పిళ్లై తమిళ పాడల్‌గిల్ 10—35 ప్రసార సమాప్తి.

ఆలూరులో అఖిలభారత తంతితపాలా వాలీబాల్ టూర్నమెంటు

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఏప్రిల్ 14 వ లక్ష్యంలో ప్రారంభం అవుతున్న భారత తంతి తపాలా ఉద్యోగుల వాలీబాల్ టోర్నమెంటులో పాల్గొనే ఆంధ్రజట్టును యాదగిరి వాయకత్వం ఎంపిస్తారు. జట్టులోని ఇతర సభ్యులు బమీన్ అహ్మద్, వెంకటరెడ్డి, రామ్‌మోహన్, మజీద్ మహమ్మద్, అనీల్ నాథ్, హనీనారాయణ్‌రెడ్డి, బాబయ్య పీరంగరూ హైదరాబాద్ టెలిఫోన్స్‌నుంచి ఎన్నిక అయినారు.

కడప టెలిఫోన్ ఎక్సేంజి ఆధునికీకరణ

కడప, ఏప్రిల్ 8 : కడప టెలిఫోన్ ఎక్సేంజి ఆధునికీకరణ పనులు ఈ నెల 11 వ తేదీన ప్రారంభమైనవి. ఈ పనులు పూర్తి అయినట్లయితే కడప పట్టణ టెలిఫోన్ సౌకర్యం మరింత మెరుగుపడగలదు. ఈ పనులు పూర్తి అయినట్లయితే కడప పట్టణ టెలిఫోన్ సౌకర్యం మరింత మెరుగుపడగలదు. ఈ పనులు పూర్తి అయినట్లయితే కడప పట్టణ టెలిఫోన్ సౌకర్యం మరింత మెరుగుపడగలదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు మరి కాబోయేవారికి తెలియ జేయునది యేమనగా కొత్తగూడెం డివిజన్ యొక్క విస్తృ గింజల వేలము 1966 వ సంవత్సరము కొరకు గాను 28-4-1966 వ తేదీన గురువారం ఉదయము 11 గంటలకు డివిజనల్ ఆటవీశాఖాధికారి సమక్షమున జరుగును.

(2) విస్తృ గింజలు వేలము రేంజి వారిగా జరుగును. పూర్తి వివరములు విక్రయ కాలమందు తెల్పబడును.

(3) మిగతా వివరములకు యింగ్లీషు వేలము ప్రకటన చూడవలసియున్నది.

(యం. సీతారామారావు)
ఆటవీశాఖాధికారి, కొత్తగూడెం డివిజన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

ఈ క్రింది కోర్సులలో (కాంపోజిట్ సర్టిఫికేటు మంజూరు చేయుటకై కాకినా

అదనంగా ఆహారధాన్యాల ఉత్పత్తికి కొత్త సన్నాహాలు

ఢిల్లీ సమావేశం నిర్ణయాలు: కేంద్ర ఆహారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:

1966-67 లో దేశంలో 950 మొదలు 970 లక్షల టన్నుల దాకా ఆహార ధాన్యాలను పండించాలని కేంద్రము, రాష్ట్రాలు లక్ష్యాన్ని నిర్ణయించుకున్నాయి. ఇందుకుగాను ఉత్పత్తి కార్యక్రమాలను సవివరంగా నిర్ణయించడం కూడా జరిగింది.

ఇప్పుడు రెండురోజులుగా జరుగుతున్న కేంద్ర ముఖ్యమంత్రులు, ఆహారమంత్రుల సమావేశం సమాప్తమైన అనంతరం శ్రీ సి. సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయోత్పత్తిని గురించి ముఖ్యమంత్రులు, వ్యవసాయమంత్రులు ప్రత్యేకంగా సమావేశం కావడం ఇదే మొదటిసారి అని అన్నారు.

ఈ సమావేశం శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశంలో దేశంలో వివిధ రాష్ట్రాలలోను బాదవ 60 లక్షల ఎకరాలలో పలసాయం బాగా వుండే పంటలను కుండించడాన్ని గురించి విపరమైన నిర్ణయాలు నిర్ణయం అయినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

ఇందులో ప్రతిఒక్క కార్యక్రమం విషయంలో కేంద్రము, రాష్ట్రముల బాధ్యతలు విడిగా వివరం చేయబడినట్లూ పరస్పరం ఉత్తరాలు హెచ్చుకోడానికి కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగినట్లు అయన చెప్పారు.

ఈ కార్యక్రమం అమలు కాలము, ఆ కార్యక్రమాలను అమలు పరచడంలో ఉద్యోగుల బాధ్యతలు మొదలైన వ్యవహారాన్నీ గూడా విశదంగా నిర్ణయింపబడగలవని అన్నారు.

వాస్తవ ప్రణాళిక కాలంలో అదనంగా 240 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండించడానికి ఏమి పనులు జరగాలనే విషయాలే ఈ సభలో నిర్ణయం అయిందని, ఎక్కువ పలసాయం ఇచ్చే వివిధ రకాల ధాన్యపు పంటలకు సంబంధిన కార్యక్రమాలకు కార్యక్షేత్రాలు కూడా నిర్దేశింపబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పెద్దరకం విత్తుల క్షేత్రాలను వెయ్యాలంటే, ప్రతిరాష్ట్రంలోను కనీసం ఒక్కటి చొప్పున నిర్మాణం చేయడం ఈ కార్యక్రమంలో భాగం అని, ఈ క్షేత్రాలు 5 మొదలు 10 వేల ఎకరాల దాకా క్షేత్రపరిమితి గలిగి వుండవచ్చునని, ఈ కార్యక్రమం నిర్వహణకు రష్యా నుంచి పరికరాలు సంపాదింపబడతాయని అన్నారు. రాష్ట్రాలలో 500 ఎకరాల క్షేత్ర పరిమితి గల విత్తనపు మడులు వుంటాయన్నారు.

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు కల్పించడం విషయం ప్రస్తావిస్తూ వ్యవసాయ పరపతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించబడినదని, సహకారోద్యమం బలహీనంగా వున్న రాష్ట్రాలలో కార్పొరేషన్ శాఖలు వెలకొల్పబడగలవని, పోతే సహకార పరపతికి సంబంధించినంత వరకు రైతుల విషయంలో వచ్చే ఏడు ఆ పరపతిపై యే రకమైన నిర్బంధాలు పెట్టరాదని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగినట్లు అయన చెప్పారు.

ఈ కార్యక్రమం అమలు కాలము, ఆ కార్యక్రమాలను అమలు పరచడంలో ఉద్యోగుల బాధ్యతలు మొదలైన వ్యవహారాన్నీ గూడా విశదంగా నిర్ణయింపబడగలవని అన్నారు.

వాస్తవ ప్రణాళిక కాలంలో అదనంగా 240 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండించడానికి ఏమి పనులు జరగాలనే విషయాలే ఈ సభలో నిర్ణయం అయిందని, ఎక్కువ పలసాయం ఇచ్చే వివిధ రకాల ధాన్యపు పంటలకు సంబంధిన కార్యక్రమాలకు కార్యక్షేత్రాలు కూడా నిర్దేశింపబడినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పెద్దరకం విత్తుల క్షేత్రాలను వెయ్యాలంటే, ప్రతిరాష్ట్రంలోను కనీసం ఒక్కటి చొప్పున నిర్మాణం చేయడం ఈ కార్యక్రమంలో భాగం అని, ఈ క్షేత్రాలు 5 మొదలు 10 వేల ఎకరాల దాకా క్షేత్రపరిమితి గలిగి వుండవచ్చునని, ఈ కార్యక్రమం నిర్వహణకు రష్యా నుంచి పరికరాలు సంపాదింపబడతాయని అన్నారు. రాష్ట్రాలలో 500 ఎకరాల క్షేత్ర పరిమితి గల విత్తనపు మడులు వుంటాయన్నారు.

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు కల్పించడం విషయం ప్రస్తావిస్తూ వ్యవసాయ పరపతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించబడినదని, సహకారోద్యమం బలహీనంగా వున్న రాష్ట్రాలలో కార్పొరేషన్ శాఖలు వెలకొల్పబడగలవని, పోతే సహకార పరపతికి సంబంధించినంత వరకు రైతుల విషయంలో వచ్చే ఏడు ఆ పరపతిపై యే రకమైన నిర్బంధాలు పెట్టరాదని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగినదని,

గంటల పంచాంగం

శ్రీ పరాభవ సం॥ చైత్ర బ॥ నవమి 1966 సం॥ ఏప్రిల్ 12 మంగళవారం సుం॥ నవమి ప.10-6; పూర్వాషాఢ సా. 6-25; వర్జ్యం రా. 3-16 ల 5-3 కు.

బ. అష్టమి ఏప్రిల్ 13 బుధవారం బు॥ అష్టమి ప.11-57; ఉత్తరాషాఢ రా. 8-58; వర్జ్యం. రా. 1-27 ల 3-15 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము లవమవంబునకును దా
నొరులకు నవి పేయుకుమికి
పరాయణము పరమ ధర్మపథముంజెల్లన్
(మహాభారతము

శ్రీ పరాభవ సం॥ చైత్ర బ॥ నవమి
మంగళవారం

అధికోత్పత్తికి సన్నాహాలు

ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆహారమంత్రుల సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు జరిగాయి. ఇటువంటి సమావేశం, అనగా ముఖ్యమంత్రులు, ఆహార మంత్రుల సమావేశం జరిగి, అందులో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను చర్చించడం ఇదే మొదటిసారి అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అది నిజం కావచ్చుగాని, ఈ సమావేశంలో జరిగినటువంటి నిర్ణయాలలో కొన్ని నిర్ణయాలు జరగడం, అవి సరిగ్గా అమలుజరక్కపోవడం మాత్రం మొదటిసారి కాదు.

జాతీయ అభివృద్ధిమండలి వారేమి, ముఖ్యమంత్రులేమి, ప్రణాళికా సంఘం వారేమి ఇటువంటి చర్చలు చాలాసార్లు జరిపారు. చాలా నిర్ణయాలు చేశారు. ఇప్పుడుగూడా నిర్ణయాలు జరిగాయి. ఇది ప్రధానమైన విషయమే. అయితే ఇంతకన్నా ప్రధానమైన విషయం ఒకటి వుంది. అది యీ జరిగిన నిర్ణయాలను అమలుపరచడం; అందుకు తగిన యంత్రాంగాన్ని నిర్మించుకోవడం.

అందుకు ఈ సమావేశంలో కొన్ని ఏర్పాట్లు జరిగినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠివల్ల విదితం అవుతున్నది. మేలిరకం విత్తులద్వారా ఎక్కువ పంటను పండించే విషయంలో రాష్ట్రాల బాధ్యతలు ఏమిటి, కేంద్రం బాధ్యత ఏమిటి? అధికోత్పత్తి కోసం వేసిన కార్యక్రమాలను అమలుజరపడంలో ఉద్యోగస్తుల బాధ్యతలు ఏమిటి?— ఈ మొదలైన విషయాలు కొన్ని యీ సమావేశంలో నిర్ణయం అయినాయి. అయితే ఆ వివరాలేమో శ్రీ సుబ్రహ్మణ్యం తెలుపలేదు. కాని ఇక్కడ ఈ బాధ్యతల ప్రసక్తి వలన ఒక్క విషయం తేలి వస్తున్నది. ఇంతకుముందు ఈరకమైన బాధ్యత లేమో స్పష్టంగా లేక, పనులు జరక్క, జరిగినా జాప్యం అయి, ఒకరి మీద ఒకరు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మొదలైనవి కొన్ని జరగడాని పనులు జరుగుతూ వచ్చాయి. ఇప్పుడు ఆ బాధ్యత లేమో నిర్ణయం అవుతుండడంవల్ల, పనులు పూర్వంకన్నా సుష్ఠుగా జరిగే వీలు ఏర్పడుతుంది.

ఇప్పుడు ఢిల్లీలో జరిగిన సభలో జరిగిన నిర్ణయాలలో ప్రధానమైనవి ఇవి: (1) 1966-67 సంవత్సరంలో 950 లక్షల టన్నుల మొదలు 970 లక్షల టన్నుల మేరకు ఆహారధాన్యాలను పండించాలని లక్ష్యం ఏర్పాటుచేశారు. (2) వలసాయం బాగా వుండేందుకుగాను మేలిరకం విత్తనాలను వాడాలని, అందుకోసం ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక్కొక్కటి చొప్పున అయినాసరే విత్తనాల క్షేత్రాన్ని పెద్దఎత్తులో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. (3) రైతులకు పరపతి అవసరం వున్నదిగనుక దేశంలో వ్యవసాయపరపతి కార్పొరేషన్‌ను నెలకొల్పాలని నిశ్చయించారు. ఈ కార్పొరేషన్ ద్వారా రైతులకు పరపతి చేకూర్చబడుతుంది. సహకార పరపతి ఉద్యమం బలహీనంగా వున్నచోటనే ఈ కార్పొరేషన్, ఈ కార్పొరేషన్ శాఖలు పనిచేస్తాయి. ఇకపోతే రైతులకు పరపతిని సమకూర్చే విషయం. ఇప్పుడు వున్న నిర్బంధాలను కొన్నింటిని వచ్చే సంవత్సరంమటుకు అమలు పరచరు. ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయిగనుక, పూర్వం తీసుకున్న బాకీని చెల్లిస్తేనేగాని, కొత్త అప్పు ఇవ్వరాదన్న నిర్బంధం తొలగుతుంది. ఈ ఏర్పాటు రైతులకు మాత్రమే అనువర్తిస్తుంది.

ఇవిఅన్నీ బాగానేవున్నాయి. సహకార పరపతి వున్నదంటే, అది నడిచేపద్ధతి సవ్యంగా లేదన్నది సర్వజనవిదితమైన విషయం. పైగా రైతుకు కావలసిన పరపతిలో సహకార పరపతివలన లభ్యం అవుతున్నది శాతాంశంకూడా సరిగ్గావుండటం లేదు. వ్యవస్థాగతమైన పరపతి సౌకర్యాలను కల్పించడం ముఖ్యంకాదని ఎవ్వరూ అనరు. అది చాలా ముఖ్యం. కానీ ఆ ఏర్పాటు చాలీచాలనట్లు వుంటే, పూర్వంకన్నా పరిస్థితి ఏవిధంగా బాగుపడుతుందో మాత్రమే అర్థంకాకుండా వుంది. అంతేగాక, ఇప్పుడు ఏర్పాటుచేయబోతున్న వ్యవసాయ పరపతి కార్పొరేషన్‌కూడా ఇప్పుడు వున్న ఇట్టి సంస్థలకన్న సమర్థంగా పనిచేస్తుందా? పని చేయనిపక్షంలో లాభంలేదు.

ఆహార అధికోత్పత్తి విషయంలో ఇప్పుడు జరిగిన ఆలోచనలను చూస్తే, వలసాయం అధికంగా ఇచ్చే విత్తనాల వాడకంద్వారా సత్ఫలితాన్ని సాధించాలన్నది ప్రధానమైన ఆశయం అయినట్లు తోస్తున్నది. ఇట్లా, అనగా మేలివిత్తనాల వినియోగంద్వారా వచ్చేఏడు 45, 50 లక్షల టన్నులదాకా అదనపు వరిపంటను రాల్చవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యంఅన్నారు. నిజంకావచ్చు. కాని వ్యవసాయం విషయంలో ప్రపంచ ప్రఖ్యాతిని పొందివున్న నిపుణులు ఒకరు మేలిరకం విత్తనాలతోపాటు, ఎరువులు, చక్కని నీటివసర్లు కూడా అధికోత్పత్తికి అవసరం అని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో కూడా ముఖ్యమంత్రులలో చాలామంది యీ ఎరువుల విషయం ప్రస్తావించారు. కొత్తరకం పంటలకు 2 లక్షల టన్నుల ఎరువులు కేటాయిస్తామంటున్నారు. ఈ అధికోత్పత్తిని సాధించాలంటే, కొత్తరకం రసాయనికపు ఎరువుల వాడకం అవసరం అధికం అన్న విషయం గమనించబడింది. ఒక కార్యక్రమం అనుకున్నది అనుకున్నట్లు అమలుజరగాలంటే, అందుకు సంబంధించిన అన్ని కోణాలనూ పరిశీలించి వాటిని సరిచేయాలి. అందుకు ఆ కార్యక్రమానికి సంబంధించిన అన్ని అంగాలూ సమర్థంగా పనిచేయాలి. ఆ పనిని సమర్థంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ నియంత్రణల మంత్రిత్వ శాఖలో కుటుంబ నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీనిని బాగా పటిష్ఠం చేశారు. కుటుంబ నియంత్రణ కమిషనర్‌గా పాయుధ బలాల వైద్య సర్వీసుల మాజీ డైరెక్టరు జనరల్ ఒకరిని నియమించారు.

తృతీయ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి మొత్తం రు. 2,697.57 లక్షలను కేటాయించారు. అందులో 1965 మార్చి 3వ తేదీవరకు రు. 1,458 లక్షలను ఖర్చుపెట్టారు. 1965—66 సంవత్సరానికి రు. 1,096.63 లక్షల ఖర్చును అంచనా వేశారు. దీనితో మొత్తం ఖర్చు రు. 2,554.64 అని నివేదిక తెల్పింది.

నివేదిక సంవత్సరంలో పునర్వ్యవస్థీకరింపబడిన కార్యక్రమంక్రింద కుటుంబ నియంత్రణ పద్ధతులను అనుసరించటానికి ప్రజలకు బోధించటానికి, వారికి గర్భ నిరోధక సాధనాలను సరఫరా చేయటానికి, వాటిని ఉపయోగించటానికి సాయపడటానికి, నిబ్బందికి శిక్షణ యివ్వటానికి, పరిశోధన జరిపించటానికి తగు ప్రాధాన్యత యివ్వారు.

1965—66 లో 1,341 పట్టణ కుటుంబ సంక్షేమ, నియంత్రణకేంద్రాలు, 6,783 గ్రామీణ కేంద్రాలు తమ పనిని కొనసాగించాయి. 9,971 వైద్య సంస్థల ద్వారా కుటుంబ నియంత్రణపై ప్రజలకు సలహాలను, గర్భ నిరోధక సాధనాలను అందచేశారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమంయొక్క విస్తృత లక్ష్యం దేశంలోని యావత్తు జనాభా అరోగ్యాన్ని కాపాడటానికి జాతీయ ఆరోగ్య సేవలను విస్తరించటం, ప్రజల ఆరోగ్యాన్ని—శారీరిక, మానసిక ఆరోగ్యాలు రెండింటినీ—క్రమేపీ అభివృద్ధి పరచటం, సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచటానికి అనువైన స్థితిగతులను సృష్టించటం అని నివేదిక పేర్కొన్నది.

కుటుంబనియంత్రణకు 95 కోట్లు కేటాయింపు

చతుర్థప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యత: 1965-66 వార్షిక నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: చతుర్థ పంచవర్ష ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి అత్యధికమైన ప్రాధాన్యతను యిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రు 95 కోట్లను కేటాయించారు.

ప్రణాళికలో ఆరోగ్య కార్యక్రమానికి కేటాయించిన రు. 949 కోట్లలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి ఈ మొత్తాన్ని కేటాయించారని 1965—66 సంవత్సరపు ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖల మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక తెలియచేస్తున్నది.

ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ నియంత్రణల మంత్రిత్వ శాఖలో కుటుంబ నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీనిని బాగా పటిష్ఠం చేశారు. కుటుంబ నియంత్రణ కమిషనర్‌గా పాయుధ బలాల వైద్య సర్వీసుల మాజీ డైరెక్టరు జనరల్ ఒకరిని నియమించారు.

తృతీయ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి మొత్తం రు. 2,697.57 లక్షలను కేటాయించారు. అందులో 1965 మార్చి 3వ తేదీవరకు రు. 1,458 లక్షలను ఖర్చుపెట్టారు. 1965—66 సంవత్సరానికి రు. 1,096.63 లక్షల ఖర్చును అంచనా వేశారు. దీనితో మొత్తం ఖర్చు రు. 2,554.64 అని నివేదిక తెల్పింది.

నివేదిక సంవత్సరంలో పునర్వ్యవస్థీకరింపబడిన కార్యక్రమంక్రింద కుటుంబ నియంత్రణ పద్ధతులను అనుసరించటానికి ప్రజలకు బోధించటానికి, వారికి గర్భ నిరోధక సాధనాలను సరఫరా చేయటానికి, వాటిని ఉపయోగించటానికి సాయపడటానికి, సిబ్బందికి శిక్షణ యివ్వటానికి, పరిశోధన జరిపించటానికి తగు ప్రాధాన్యత యివ్వారు.

1965—66 లో 1,341 పట్టణ కుటుంబ సంక్షేమ, నియంత్రణకేంద్రాలు, 6,783 గ్రామీణ కేంద్రాలు తమ పనిని కొనసాగించాయి. 9,971 వైద్య సంస్థల ద్వారా కుటుంబ నియంత్రణపై ప్రజలకు సలహాలను, గర్భ నిరోధక సాధనాలను అందచేశారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమంయొక్క విస్తృత లక్ష్యం దేశంలోని యావత్తు జనాభా ఆరోగ్యాన్ని కాపాడటానికి జాతీయ ఆరోగ్య సేవలను విస్తరించటం, ప్రజల ఆరోగ్యాన్ని—శారీరిక, మానసిక ఆరోగ్యాలు రెండింటినీ—క్రమేపీ అభివృద్ధి పరచటం, సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచటానికి అనువైన స్థితిగతులను సృష్టించటం అని నివేదిక పేర్కొన్నది.

ఉల్హాస్‌నగర్లో మరల తీవ్ర సంఘర్షణలు

బొంబాయి, ఏప్రిల్ 11: ఉల్హాస్ నగర్ లోగడచిన రెండు రోజులుగా ప్రశాంతంగావున్న పరిస్థితి నిన్న సాయంకాలం మళ్లీ తీవ్రతరమైంది. ఇక్కడికి 30 మైళ్ల దూరంలోవున్నఉల్హాస్‌నదీతీరాన్నవున్నగుడిసెలకు కొందరు నిప్పు అంటించడానికి ప్రయత్నించారు.

నిన్న పగలు ఎవరో గుర్తు పట్టరానివారు ఎనిమిది గుడిసెలపై దాడిచేసి నిప్పంటించడానికి ప్రయత్నించారని, కాని, పోలీసులు సకాలానికి వచ్చి వారిని తరిమి వేశారని పోలీసు అధికారులు తెలియజేశారు.

నిన్న సాయంకాలం కొందరు గుంపుకట్టి పోలీసులపై రాళ్లు రువ్వారని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు. రెండుచోట్ల పోలీసులతో ఘర్షణలు గూడ జరిగాయి.

పోలీసులు దొరికిపోయే ఒకరిని కొట్టడంవల్ల ఈ ఘర్షణలు జరిగాయని కొందరు ఆరోపించారు.

ఉల్హాస్‌నగర్‌లో నివాసులకు, స్థానిక భూస్వామికి కలిగిన మన స్పర్థలతో గడచిన ఆదివారం ఈ అల్లర్లు చెలరేగాయి. తర్వాత పోట్లాటలు, పోలీసు కాల్పులు, వ్యాయమూర్తి దర్యాప్తు జరగాలనే అభ్యర్థనలు జరిగాయి.

పోలీసులకును, ఆందోళన జరుపుతున్నవారికిని కొత్తగా సంఘర్షణలు జరగడంవల్ల 144 వ సెక్షన్‌కింద మొన్న నిషేధాజ్ఞలు విధించబడ్డాయి.

సింగపూర్‌కు సుకర్ణో గుర్తింపు

సత్వర చర్యలకు ఆదేశం

సింగపూర్, ఏప్రిల్ 11: పొరుగువైన సింగపూర్‌ను గుర్తించడానికి చర్యలు తీసుకోవలసిందిగా ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్ణో తన కొత్త విదేశాంగమంత్రి డాక్టర్ ఆదాం మాలిక్‌కు ఆదేశించినట్టు నిన్న జకర్తా రేడియో తెలియచేసింది.

అయితే ఈ గుర్తింపు మలేషియాతో పోరాటాన్ని ఉధృతం చేయటానికి తొలి చర్య మాత్రమే అని రేడియో వార్త తెల్పింది.

మొన్న బోగోర్ ప్యాలెస్‌లో మంత్రివర్గ ప్రెసీడియం సమావేశమై నప్పుడు అధ్యక్షుడు, మాలిక్‌కు ఈ ఆదేశాన్ని యిచ్చారు.

కాలక్రమేణా సింగపూర్‌ను ఏ తేదీన గుర్తించేది ప్రకటిస్తామని డాక్టర్ మాలిక్ తెలియచేసినట్టు జకర్తా రేడియో ప్రకటించింది.

సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తాము ఈ వార్తను జకర్తా రేడియో ప్రసారం చెయ్యగా విన్నామని చెప్పారు. కాని ఈ విషయమై వ్యాఖ్యానించటానికి ఆయన నిరాకరించారు. నేడు బహుశా ఒక ప్రకటన వెలువడవచ్చునని ఆయన తెల్పారు.

హాంగ్‌కాంగ్‌కి, అన్ని ఏర్పాట్లు కూడా వుండాలి.

అంతేగాక, ఈ నిర్ణయాలు అమలు పరచేందుకు, కొత్త పద్ధతులను చేబట్టేందుకు, రైతులను సిద్ధం చెయ్యాలి. అంటే, వారిలో ఈ కొత్త ఏర్పాట్లను ఆచరించేందుకు అవసరమైన విజ్ఞానం పెంపొందేట్లు చూడాలి. ఈ సందర్భంలో ఎరువుల వాడకం వ్యవహారంలో, ఎరువుల కార్పొరేషన్ వారు చెప్పివున్న మాటలను గమనించాలి. వీనినిగురించి రైతులలో జరగవలసినంత ప్రచారం జరగడంలేదు. అంటే కార్యక్షేత్రం పదునుచేయబడటంలేదు. మన దేశంలో జరుగుతున్న పెద్దలోపమే ఇది. ఒక నిర్ణయం అనుకున్నట్లు అమలుజరగాలి అంటే, అందుకుగాను ముందు ఎంతో పనిచేయవలసి వుంటుంది. ఆపని జరగనినాడు నిర్ణయాలదారి నిర్ణయాలది, పనులదారి పనులది అయిపోతుంది. అందువల్ల ఈ నిర్ణయాలు ఎంతముఖ్యమో, యీ నిర్ణయాలు అమలుజరగడానికి అవసరమైన వైజ్ఞానికి వాతావరణాన్ని సృష్టించడం కూడా అంతే ముఖ్యం. ఈ రెండు పనులు యుగపత్‌గా జరిగినప్పుడే అధికోత్పత్తి నిమిత్తం సంకల్పించిన సన్నాహాలన్నీ జయప్రదం కాగలపరిస్థితి కలిసి వస్తుంది.

భారతదేశంలో గోధుమ సాగు

డా॥ నార్మన్ బోర్లగ్ ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: గోధుమ పంట విషయంలో భారతదేశం కొత్తదశలో ప్రవేశిస్తున్నదని అంతర్జాతీయ గోధుమ అభివృద్ధి కేంద్రం డైరెక్టరు డా. నార్మన్ బోర్లగ్ అన్నారు.

ఇప్పుడు భారతదేశంలో అనేక ప్రాంతాలలో పొట్టిరకం గోధుమలు ఎకరానికి 60 మొదలు 80 మణుగుల వరకు పండింపబడుతున్నాయి. లగిని ఎరువులు, తగినంత నీరు వుండి ఈ పంటను సాగుచేస్తే ఇట్లయితే, వచ్చే దశేళ్లలోను భారతదేశం తన గోధుమ పంటను రెట్టింపు చేసుకోవచ్చు పి కూడా అయిన అన్నారు.

గోధుమలు, గోధుమ పరిశోధన మీద జరిగి ఒక గోష్ఠిలో నిన్న మాట్లాడుతూ, డా. బోర్లగ్ ఇంకా ఇట్లా అన్నారు: "ఈ సాగుమీద గురించి పరిశోధనలు ఇంకా జరగిదం అవసరం. కొత్తరకాల తెగుళ్ళు పంటకు వస్తున్నాయి. వ్యవసాయం సాంద్రతరం అవుతున్నకొద్దీ ఈ తెగుళ్ళు ఎక్కువ కావడం పరిపాటి. వెరుకు తోటల ప్రక్కనున్న చేనే ఇతరమైన పంటలకు ఎలుకల బాధ కూడా అధికంగా వుంటున్నది. ఈ ఎలుకలు పంటలకు అమితమైన నష్టం తెరుపుతున్నవి. ఈ బాధలను గ్రామస్థులంతా కలిసి సహకారంతో కృషి జరుపుకుంటూ నివారించుకోవలసి వుంది.'

ఘనాలో ఓరుగుబాటుకు ఎన్‌క్రుమా విజ్ఞప్తి

అకర్, ఏప్రిల్ 11: ఘనాలో సమ్మెల ద్వారా, పద్ధంనకు వర్యల ద్వారా ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వాన్ని పడగొట్టవలసిందిగా రేడియో కోసుర్కే ద్వారా డా. ఎన్‌క్రుమా ఘనా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

అధికారంలోంచి తొలివెయబడిన అనంతరం ఈ46రోజులలోను ఆయన కుటువంటి విజ్ఞప్తులు చేయడం ఇది ఇదోసారి.

ఎన్నికల ఖర్చులకు రు: 1 కోటి: కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

సెప్టెంబర్‌లో ఎన్నికల ప్రణాళిక ఖరారు: 'కొత్తఅభ్యర్థులకు కొంతశాతం కేటాయించాలి'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

1967 ఆరంభంలో జరుగనున్న ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ప్రణాళికను యీ సంవత్సరం సెప్టెంబర్‌లో ఏర్పాటైన అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశంలో ఏ. ఐ. సి. సి. ఖరారు చేస్తుంది.

ఎన్నికల ఖర్చులనిమిత్తం పార్టీ, వివిధ రాష్ట్రసంఘాలద్వారా చిన్న చిన్న మొత్తాల్లో కోటిరూపాయలుదాకా వసూలు చేయాలని సంకల్పించింది. ఈ చిన్న మొత్తాల వసూళ్లకు మే 1 న ఉద్యమం ప్రారంభం అవుతుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, ముఖ్యమంత్రులు, కొంటరు వర్కింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర యింక్కుడ సమావేశాన్ని యీ నిర్ణయాలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరైనవారిలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గూడా ఉన్నారు.

పార్టీ ఎన్నికల విధానాన్ని చర్చించే నిమిత్తం ముఖ్యంగా యీ సమావేశం ఏర్పాటైంది. ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించేందుకు అనుసరించవలసిన విధానాన్ని తదితర అంశాలను పరిశీలించటంకోసం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం మే 21 నుంచి 23 వరకు బొంబాయిలో జరుగనున్న ఏ. ఐ. సి. సి. సమావేశంప్పుడు కలుసుకుంటుంది. ఎన్నికలకు నిర్ణయించే అభ్యర్థులలో కొత్తగా వచ్చేవారికి కొంత శాతాన్ని నిర్ణయించాలని కొందరు సభ్యులు సూచించారు. శాసన సభ్యుడు కన్నా దళితుడు మించి పని చేయరాదనగూడ ఒక నిర్ణయం జరగాలని ఒరిస్సా కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. జానకీ వల్లభ్ పట్నాయక్ ప్రభృతులు సూచించారు. ఈ అన్ని విషయాలను కేంద్ర ఎన్నికల సంఘం బొంబాయి సమావేశంలో పరిశీలిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ చెప్పారు.

ఎన్నికలముందు జరుపవలసిన ప్రచారాన్ని గురించి గూడా యీ సమావేశం చర్చించింది. ఎన్నికల పనికోసం ప్రతి రాష్ట్రంలోను సుశిక్షితులైన కార్యకర్తల దళాన్ని తయారు చేయాలని సూచన జరిగింది.

ఎన్నికల నిధి వసూలు విషయంలో ప్రతి బిల్లాకు రు.25 చేలు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిసింది.

తమిళనాడు కాంగ్రెస్‌చే రు 17 లక్షలు వసూలు

తమిళనాడు కాంగ్రెస్‌సంఘం రు 17 లక్షలదాకా యిదివరకే వసూలు చేసినట్లు ఎన్నికలలోగా యింకో రు.13 లక్షలు వసూలు చేయనున్నట్లు ప్రకటన జరిగింది.

ముటాలున్నిచోట్ల రెండు ముటాలవారు సమిష్టిగా నియోజక వర్గాల్లో వర్యటించవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రులతోపాటు శ్రీయుతులు జి. ఎల్. నందా, అతుల్యఘోష్, ఎస్. కె. పాటిల్, సంజీవరెడ్డి, సి. సుబ్రహ్మణ్యం, జగ్జీవన్‌రాం, వి. కె. కృష్ణమీనన్ ప్రభృతులు యీ సమావేశానికి హాజరైనారు. అస్వస్థత కారణంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ హాజరు కాలేకపోయారు.

లేఖలు

విద్యుచ్ఛక్తి కార్మికులకు కరవుభత్యం వర్తింపు

28—3—66 నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఎస్. జి. ఒలకు ప్రకటించిన కరువుభత్యం పెంపకం, రాష్ట్రవిద్యుత్ బోరు ఉద్యోగులకు వర్తించదని, వారి విషయమై బోర్డు తనే ఒక నిర్ణయాలు తీసుకోవలసి వుంటుందని ప్రకటించడం విద్యుత్కార్మికులకు లోతైన ఆశాభంగం, ఆందోళన కలిగించింది. 1965 జూన్‌లో మంజూరు చేసిన అదనపు కరువుభత్యం ప్రకటనలో విద్యుచ్ఛక్తి కార్మికులు (వో. యస్. యస్. వర్క్సువార్జీడ, యస్. యం. ఆర్.) అందరికీ వర్తిస్తుందని ప్రకటించిన ప్రభుత్వమే ఈ వాడు ఈ విధంగా బాధ్యతను విద్యుచ్ఛక్తి బోర్డు పైకి త్రోయడానికి పూనుకోవడం శోచనీయం.

1959 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలి ఏర్పరచినప్పుడు, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటులోనున్న ప్రావిన్షియల్ ఉద్యోగులను కార్మికులను అందరినీ బోర్డుకు అరువు పద్ధతిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. కాని ఈ నాటివరకు, 7 సం. గడచినా బోర్డుకు ఏ సిబ్బందిని పూర్తిగా ట్రాన్స్‌ఫర్ చేయడం జరగలేదు. అలాంటప్పుడు ఒకే బోర్డు పని చేస్తున్న ప్రావిన్షియల్ ఉద్యోగులు గవర్నమెంటు ఉద్యోగులుగా పరిగణింపబడడం ప్రభుత్వ ఎస్. జి. ఒ లకు ప్రకటించే కరువుభత్యం పెంపకం వగైరాలు వర్తింపచేయడం, అదే బోర్డు క్రింద పని చేస్తున్న కార్మికులు ప్రభుత్వోద్యోగులు కారని సాకులు చెబుతూ కరువుభత్యం పెంపకం కార్మికులకు వర్తింపజేసే విషయం విద్యుచ్ఛక్తి బోర్డు దయాదాక్షిణ్యాలకు వదిలేయడం విద్యుత్కార్మికులని హేళనలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కరువుభత్యం పెంపకం ఒ. ఎస్. ఎస్. వర్క్సువార్జీడు, యస్. యం. ఆర్. కంటింజెంట్ మొదలగు అన్ని తరగతుల విద్యుత్కార్మికులకు వర్తింపజేసే ఉత్తర్వులు అన్ని తరగతుల వారికి జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఒకే యజమాని క్రింద పని చేస్తున్న ప్రావిన్షియల్ ఉద్యోగులకు మధ్య డి. ఎ. లో గల తేడా తొలగించి, సమాన మూలవేతనాలకు సమాన కరువుభత్యం యివ్వాలని కోరుతున్నాము.

ఈ పక్షపాత వైఖరి ఇలాగే సాగిన పక్షంలో ఆంధ్ర 11 జిల్లాలలోని విద్యుత్కార్మికులందరు కష్ట, ఐక్యతాశక్తితో, తమ న్యాయమైన కోర్కెల సాధనకై తగు చర్యలకు పూనుకోవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర విద్యుత్‌బోర్డు కార్మికులపట్ల సామ్యభావితో ఈ కరువుభత్యం పెంపకం కార్మికులందరికీ కూడా వర్తించులాగున ప్రకటించాలని కోరుతున్నాము.

ఎ. వెంకటేశం (ప్రధానకార్యదర్శి ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం గుంతకల్.)

ఏలూరులో లభించిన రెండు శాసనాలు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఏప్రిల్ 9: శనివారప్పేట లాలా ఛానింగ్‌వద్ద రైల్వే హేమర్ బ్రిడ్జి పునాదుల త్రవ్వకంలో, బయల్పడిన ప్రాచీన శిలాఖండముల పరిశోధనము నిమిత్తం, ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖవారి ప్రాచీన లిపి పరిశోధన శాఖ డిప్యూటీ డైరెక్టరు డాక్టరు వేలూరి వెంకటరమణయ్య హైదరాబాదు నుండి ఇప్పటికి వచ్చారు. ఈ శిలఖండములు బయల్పడినట్లు కనుగొనబడినది. అందొకటి శాలివాహనశకం 1349కి సరియైన 1424 క్రీస్తు శకమునకు చెందినది. అది యోక శ్రీ తన తల్లి జ్ఞాపకార్థ మొక శిలా స్తంభమును నిలిపినట్లు తెలియవచ్చుచున్నది. ఈ శాసనము రాజమహేంద్రవరమును పాలించిన రెడ్డి రాజులైన అల్లాడ వేమారెడ్డి, వీరభద్రారెడ్డి లను వారి రాజ్యకాలము నాటిది. ఈ శాసనము తెలుగు లిపిలోను, తెలుగు భాషలోనే లిఖింపబడినది.

రెండవ శాసనము అసంపూర్ణంగా యున్నది. దీనిలో ఒకభాగము మాత్రమే యిచ్చిడు బయల్పడినది. మిగిలిన వింకనూ భూమిలోనే యుండి యుండునని, త్రవ్విన లభింపగలవని తలంపబడుచున్నది. మొదటి శాసనము సామాన్య విషయములకు సంబంధించినదై, దీనూ, ఈ రెండవ శాసనము కుతూహలము కల్పింపగల విషయములకు సంబంధించినట్లును పూర్తిగా దొరికినగాని, వివరములు పూర్తిగా తెలియజాలనని అన్నారు. ఈ శాసనము క్రీ. శ. 12 వ శతాబ్దాంతమున్నది యైనట్లు తలంపబడుచున్నది. ఇందలి లిపి తెలుగు లిపి యైనను, భాష సంస్కృతమై యున్నది. దొరికిన శిలాఖండములందు రెండు శ్లోకములు మాత్రము లిఖింపబడియున్నవి. ఎవరో యిద్దరు రాజులు ఈ శాసనము లిఖింపజేసినట్లు తెలియుచున్నది. ఈ నెల 6 వ తేదీన "ఆంధ్రపత్రిక" ప్రచురించిన వార్తలో 15 సంవత్సరముల కిందట కోట్బిలో బయటిబ్బ బ్రెడలి శిలా మంటపము, అందిని శాసనముల విషయమై' శ్రీ వెంకటరమణయ్య గారి దృష్టికి ఆంధ్రపత్రిక విలేఖరి తేగా, వారా విషయములు ఆంధ్ర పురావస్తు శాఖవారి దృష్టికి రావలసి వెళ్లుచూ, వెంటనే తమ సహాయక బృందములు మీ విలేఖరితో ఆ మంటపమున్న స్థానమునకు పంపి అచ్చటి శాసనముల ప్రతులను కూడ తీసికొనవలసినదిగా ఉత్తరువిచ్చారు. ఆ మంటపమునకుగల నాల్గు స్తంభములను, 16 చోట్ల శాసనము లున్నవని శ్రీ వెంకటరమణయ్యగార్కి తెలుపబడగానే వారు స్వయంగా వచ్చి వానిని పరిశీలించి, మంటపమును, అందున్న శిల్ప సంపద చాయాచిత్రములు తీయించి, శాసనము లన్నింటిని ప్రతులు తీయించివారు. ఈ శాసనములు, వాని లిపినిబట్టి, మొన్న త్రవ్వకములలో దొరికిన శాసనములకన్నా ప్రాచీనములై యుండవచ్చునన్నారు.

వారి పాయంకాలం బయలుదేరి హైదరాబాదు వెళ్లారు. తిరలోనే పురావస్తు శాఖవారు, తమ సిబ్బందితో యిచ్చటకు వచ్చి పూర్తిగా త్రవ్వకములు జరిపించెదరని తెలుస్తోంది.

త్రవ్వితము త్రవ్విన వానిలో, వెనుక దొరికినట్లు ద్వారబంధపుపై కమ్మి (రతిది)పై ఒక వైపున, శివపార్వతుల వృషభము యున్నవి. దాని రెండవ వైపున కిరాతార్జునీయ ఫలకమున్నది. (స్వ.వి.)

రాష్ట్రపతితో రాజ్ నారాయణ్ మంతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: పార్లమెంటు సభ్యుడు ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్ నారాయన్ నిన్న రాష్ట్రపతిని కలుసుకొని ఆయనతో 30 నిమిషాల సేపు మాట్లాడారు.

ఈ సందర్భంలో శ్రీ రాజనారాయన్ రాష్ట్రపతి దేశ పరిస్

జగదల్‌పూర్‌లో నిషేధాజ్ఞల పొడిగింపు

ఏప్రిల్ 20 వరకు; జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు

జగ్‌దల్‌పూర్, ఏప్రిల్ 11 : ఇటీవల బస్తర్ రాజ ప్రాసాద ప్రాంతాలలో జరిగిన అల్లరు కారణంగా మార్చి 25 నుంచి జగ్‌దల్‌పూర్ పట్టణంలో విధించబడిన నిషేధాజ్ఞలు ఈనెల 20 వ తేదీ వరకు పొడించబడినాయి.

పట్టణంలో ఇంకా శాంతి భద్రతలకు భంగంకలిగే పరిస్థితి ఉన్నందున నిషేధాజ్ఞలు పొడింపబడ్డాయని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులో తెలుపబడింది.

జగ్‌దల్‌పూర్ అల్లర్ల దర్యాప్తుకు మధ్య ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఎల్. పాండే ఏకైక సభ్యుడుగా దర్యాప్తు సంఘం నియమించబడడం పాటకులకు విదితమే. ఈ దర్యాప్తు సంఘానికి అందజేయవలసిన రికార్డులు, ప్రకటనల పాక్షాలు గడువు మే 1 వ తేదీ అని దర్యాప్తుసంఘం హిందీ, గోండీ భాషలలో దనిడోరా వేయించడానికి నిర్ణయించింది. శ్రీ పాండే జగ్‌దల్‌పూర్‌లో పరిశీలన జరిపిన తర్వాత, ఇక్కడి 20 మైళ్లదూరంలోని లోహండిగూడా మార్కెట్ అనే పట్టణానికి శుక్రవారం వెళ్లి అక్కడి ఆదివాసులతో చర్చలు జరిపారు.

బస్తర్ అల్లర్లలో మరణించిన శ్రీ ప్రవీర్ భంజదేవ్ ఉత్తరక్రియలు జరుపడానికి వచ్చిన ఆయనవతీయిన శ్రీమతిదేవివేదవతి ఉత్తరక్రియలు ముగిసిన తర్వాత ఢిల్లీకి వెళ్లిపోయారు.



మద్రాసు సమీపంలోని పోరూరులో అమెరికా సహకారంతో నెలకొల్పిన ఇన్సులేటర్స్ ఫ్యాక్టరీలో ఇన్సులేటర్లను తయారుచేస్తున్న కార్మికులు.

గోవాలో ఎన్నికలు

త్వరలో జరగవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: దేశంలో జనరల్ ఎన్నికలు జరగవచ్చునని మహారాష్ట్ర ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయక్‌రావు పాటిల్ నేడు ఇచ్చట తెలియజేశారు.

శ్రీ పాటిల్ నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకొని మంత్రివర్గాల జరిపారు. ఈ మంత్రివర్గాల ఫలితంగా తనకు ఇటువంటి అభిప్రాయం కల్గిందని ఆయన అన్నారు.

శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు శ్రీ పాటిల్ గోవా ప్రజా నిర్ణయాన్ని అమలు పరచవలసిందని, పైసూరు మహారాష్ట్ర సరిహద్దు సమస్య విషయంలో త్వరలో ఏదో చేయవలసిందని ఆయన్ను కోరారు.

ఒకటిరెండు రోజుల్లో శ్రీ పాటిల్ తిరిగి శ్రీ కామరాజును కలుసుకుంటారు. అప్పుడు ఈ సరిహద్దు సమస్యలను గురించి చర్చిస్తారు, కాంగ్రెస్ అధ్యక్షుడు జూలైలో మహారాష్ట్ర టించవచ్చునని తెలియవస్తున్నది.

తూర్పుపాక్‌లో మిజో జైలు!

షిల్లాంగ్ ఏప్రిల్ 10 : మిజోజాతీయ సంస్థ తూర్పు పాకిస్తాన్‌లో ఒక జైలును నెలకొల్పినట్లు యిప్పుడు తెలియవచ్చింది.

ఆ జైలులో నిర్బంధించబడిన కైదీలలో 10 మంది లుటీపల తప్పించుకొని అస్సాంలోని మిజో కొండల జిల్లాకు పారిపోయి వచ్చారు

అధికారవర్గాలవారు చెబుతున్నదానినిబట్టి దాదాపు 60, 70 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను మిజో తిరుగుబాటుదారులు ఎత్తుకుపోయి నిర్బంధించారని తెలుస్తోంది. వీరిలో పరిహద్దు భద్రక దళాల పోలీసుశాఖకు చెందినవారు కూడా ఉన్నారు. వీరందరినీ యిప్పుడు తూర్పు పాకిస్తాన్‌లో నిర్బంధ శిబిరంలో ఉంచారు వారికి కాపలాగా పాక్ పోలీసులు ఉన్నారు

ఈ పారిపోయి వచ్చిన 10 మందిలో నలుగురు పోలీసులు కూడా ఉన్నారు. పాకిస్తాన్‌లో మిజోల నిర్బంధ శిబిరంలో లూంగ్లేనపై డివిజన్‌లో ఆపీసరు శ్రీ ఆర్. పి. పిల్లై ఉన్నారని పారిపోయి వచ్చిన ఒక మిజో జాతీయుడు వెల్లడించారు. ఆయన క్షేమంగానే ఉన్నారని అతను చెప్పాడు

కన్యాకుమారివద్ద వివేకానంద విగ్రహప్రతిష్ఠాపన

యు.పి. చే లక్షన్నర విరాళం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : కన్యాకుమారి వద్ద వివేకానంద స్మారక నిర్మాణానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 150 వేల రూపాయల విరాళం యిచ్చినట్లు యీ స్మారకసంఘం కార్యదర్శి శ్రీ ఏక్‌వాడ్ రవడే తెలియజేశారు.

ఈ ప్రాజెక్టుకు విరాళం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలలో ఉత్తరప్రదేశ్‌లేండవదనియాయన తెలిపారు. కొద్దిమాసాల క్రిందట పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం యీ ప్రాజెక్టు నిర్మాణం క్రింద లక్షరూపాయలు విరాళం యిచ్చి ఉంది.

మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి 40 లక్షలు అంచనా వేయటమైందని, 1968లో నిర్మాణం పూర్తి అయిన తరువాత నిర్వహణ ఖర్చు గూడా యిందులో చేరి ఉన్నదనిఆయన చెప్పారు.

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

హైదరాబాద్, ఏప్రిల్ 9 : ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 13 న గుంటూరు వెడతారు. 15 న గుంటూరులో పోలీసు అవాధ శిక్షణాలయానికి శంకుస్థాపన చేస్తారు. ఆమర్నాడుమామిడికాయలూరులోపంచాయతీ కార్యాలయభవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు. లక్ష్మీపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అమలాపురంలో వ్యవసాయ కూలీ సహకార సంఘం భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.ఏప్రిల్ 17న కొమరగిరిపట్నం, మురమళ్ళ, కీమదపల్లి, రాజమండ్రి నిజయవాడలు వెడతారు. ఆమర్నాడు రాజోలులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకార స్టోర్సును గుడివాడ అర్బన్ బ్యాంకుకు తమిళిక బ్యాంకుకు ప్రారంభోత్సవం జరుపుతారు. పామర్రులో వెల్‌ఫేర్ వర్కర్లకు శంకుస్థాపన చేశారు. విజయవాడలో ఆర్. టి. సి. కార్యాలయం ప్రారంభిస్తారు. ఏప్రిల్ 19 న రాజధానికి తిరిగి వస్తారు.

సాంఘికసంక్షేమ శాఖమంత్రి శ్రీమతి టి. లుస్. పద్మజ్జి ఏప్రిల్ 11న గుంటూరు వెళ్లి అక్కడ పర్యటించి 13న తిరిగి వస్తారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 : విశ్వవిద్యాలయాలలోను, కళాశాలల్లోను, సైన్సు, ఇంజనీరింగ్, టెక్నాలజీలో పరిశోధనలుగాను విశ్వవిద్యాలయాల విరాళం సంఘం రు. 2,25,800 లు మంజూరు చేసింది.

ఈ సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులు 255 మందిని యీ అవార్డులు ఎన్నిక జరిగింది.

ఆరబ్ రిపబ్లిక్ రేవుల్లో తరచుగా సోవియట్ నౌకలు

పాశ్చాత్య వర్గాల ఆందోళన

కైరో, ఏప్రిల్ 10 :

మధ్యధరా సముద్రంలోని సోవియట్ యుద్ధ నౌకలూ, ఎఱ్ఱ సముద్రంలోని రష్యా ఎలెక్ట్రానిక్ నౌకలూ ఈజిప్టులోని రేవు సౌకర్యాలను ఇతోధికంగా వినియోగించు కుంటున్నాయని ఇక్కడ పాశ్చాత్యవర్గాలు భావిస్తున్నాయి.

ఈ విషయం ఆధారంగా ఇక్కడి దవుత్య వర్గాలు అనేక వూహాగానాలు చేస్తున్నాయి. కీలక ప్రాధాన్యతగల మధ్య ప్రాచ్య జలాలలోని రష్యన్ నౌకాదళానికి ఈజిప్టు రేవులలో మామూలు సర్వీసింగ్ సదుపాయాలు కల్పించవలసిందని రష్యనులు కైరోను ఒత్తిడి చేస్తుండి ఉండవచ్చని వీరు అనుకుంటున్నారు.

ఈజిప్టులో రష్యా నౌకలకు ఈ సదుపాయమే లభించేట్లయితే, ఒకవేళయుద్ధం సంభవిస్తే, పరిషయన్ గల్ఫ్‌నుండి పశ్చిమ దేశాలకు రవాణాఅయ్యే నూనె నౌకలను రష్యా ఆటకాయించటానికి ఎక్కువ వీలుగా ఉంటుంది.

నాసర్ ప్రభుత్వానికి ఆయుధాలు సరఫరా చేసే ఏకైకదేశం రష్యాయే కాబట్టి, ఈజిప్టులోని ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో కూడ రష్యా బాగా సహాయపడుతోంది కాబట్టి, అలెగ్జాండ్రియా సమీపానగానీ, లేక మధ్యధరా జలాలలోని మరేమారుమూల రేవు ప్రాంతంలోగానీ, లేక ఎర్ర సముద్ర తీరానగానీ ఒక జలాంతర్గామి స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవటానికి అంగీకరించవలసిందిగా మాస్కో కైరోను ఒత్తిడి చేస్తున్నదని కొందరు పాశ్చాత్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అయితే ఈ అభిప్రాయాన్ని ప్రస్తుతం అంగీకరించటానికి వీలులేదని మరికొందరు నిపుణులు భావిస్తున్నారు.

రష్యా నౌకలు అప్పుడప్పుడు ఈజిప్టు రేవులలోకి వచ్చిపోయే సౌకర్యం ఉంటే రష్యాకు ఈజిప్టు జలాలలో జలాంతర్గామి స్థావరమే పెద్దగా అవసరంలేదని వీరు భావిస్తున్నారు. అంతే కాకుండా అధ్యక్షుడు నాసర్ ఏబంధ విధానానికి బహిరంగంగా కట్టుబడి ఉన్న వ్యక్తి. అరబ్ ప్రాంతంలో విదేశీ సైనిక స్థావరాలను వ్యతిరేకించే వ్యక్తి. జలాంతర్గామి స్థావరం ఏర్పాటుకు రష్యాకు అనుమతి ఇవట్యా నాసర్ విధానాలకే వ్యతిరేకమనికూడ వీరి వాదం.

పశ్చిమ గోదావరి జిల్లాలో సహకారోద్యమం

మంచి అభివృద్ధి సాధిస్తున్నట్లు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 11: కోస్తా జిల్లాలలో వరివంట విస్తారంగా పండే పశ్చిమ గోదావరి జిల్లాలో సహకారసంఘాలు అపారం. సహకారోద్యమం ఇక్కడి భాగా అభివృద్ధి సాధించింది. జిల్లాలో అన్నిరకాల సహకార సంస్థలు కలిపి 1480 వరకు వున్నాయి.

జిల్లా మార్కెటింగ్ సమాఖ్య ఎరువుల పంపిణీ చేయిస్తున్నది. అప్పుగాకూడ ఇస్తున్నది. తాడేపల్లిగూడెంలోని ఆధునిక బియ్యం మిల్లును నిర హిస్తున్నది. జిల్లాసహకార మధ్యంకు రాష్ట్రంలో చాలాకాలంనుంచి వుంటున్న పెద్ద బ్యాంకులలో ఒకటి. 1965 జూన్ 30 లో అంతమయిన ఏడాదిలో సభ్యులకు రు. 253 లక్షల వరకు అప్పునిచ్చింది. ఇటీవల ఈ జిల్లాలో పెద్ద సహకార సంస్థల ఆధ్వర్యాన నిర హించే నిమిత్తం ఒక టన్ను బియ్యపు మిల్లులు ఏడింటిని మంజూరు చేశారు.

ఏలూరు చేనేత కార్మికుల సంఘం 30 ఇండ్లు, ఒక ఆధునిక రంగుల ఫ్యాక్టరీ, రు. 1 లక్ష ఖర్చులో నిర్మించింది. దుస్తుట్లు,తువ్వాలు తయారీకి ఒక ఫ్రేంలూం ఫ్యాక్టరీ, వేలురకం వీరెం ఉత్పత్తికి పిట్ లూం ఫ్యాక్టరీ కూడా వున్నవి. ఉంగుటూరు సొసైటీ బాగా డిజైన్లు వేసిన దుస్తుట్లను తయారుచేస్తున్నది. ఇవి రాష్ట్రమంతటా పేరు సంపాదించాయి.

ఎన్నికల నిధికి రు 4 లక్షలు వసూలు

నగర కాంగ్రెస్ సంఘం నన్నాహం

హైదరాబాదు, ఏప్రిల్ 9: ఎన్నికలకు సమీపిస్తున్నందున నగరకాంగ్రెస్ యంత్రాంగంలో చలాకీ ఎక్కువ అవుతున్నది. ఎన్నికల నిధికి రు. 4 లక్షలు వసూలు చేయాలని నిశ్చయించి నగరకాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ కన్వీనరుగా ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

నగరకాంగ్రెస్ అధ్యక్షుని పర్యవేక్షణ క్రింద 1966 సంవత్సరానికి కాంగ్రెస్ సభ్యత్వ నమోదు పుర్యమం ప్రారంభమైంది.

1965 లో నగరంలో కాంగ్రెస్ సభ్యత్వం లక్షకు పైగా వుంది. ఇందులో క్రియాశీలక సభ్యులు 2000 మంది వున్నారు.

డిసెంబరు ఖరు వరకు కొనసాగే ఈ పుర్యమం ద్వారా సభ్యత్వమును పెంచడానికి సంతలంధికం చేయడంవారు.

కోసీ ప్రాజెక్టు ఒప్పందంలో మార్పులు

త్వరలో సంతకాలు

ఖట్మాండు, ఏప్రిల్ 10: కోసీ ప్రాజెక్టుకు సంబంధించి కుదిరి వున్న ఒప్పందంలో ఇప్పుడు కొన్ని మార్పులు జరిగాయి. ఈ మార్పులతోడి కొత్త ఒప్పందంపై త్వరలో సంతకాలు జరగగలవని తెలుస్తున్నది.

పూర్వప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, నేపాల్ రాజు శ్రీ మహేంద్ర కలసి ఉభయులోపించిన అంగీకృత సూత్రాలను అనుసరించి ఈకొత్త ఒప్పందం వుంటుంది.

ఈ కొత్త ఒప్పందం మీద ఎప్పుడో సంతకాలు జరగవలసింది. అయితే కొని ముఖ్యమైన విషయాలపై అభిప్రాయబేధాలు రావడం వల్ల, ఆ సంతకాలు జరగలేదు. నేపాల్ ప్రభుత్వం ఒప్పందంలో కొన్ని మార్పులను సూచించి, వాటిని అందులో చేర్చరని దట.

భారత రాయబారి శ్రీ శ్రీమన్నారాయణ్, నేపాల్ అగ్రాసనాధిపతి శ్రీ కీర్తినిధి బిస్తా, ఉభయదేశాల ఉద్యోగులు సమావేశై చర్చలు జరిపిన మీదట ఆ అభిప్రాయబేధాలు సర్దుబాటు అయినాయి.

సుప్రీమ్ కోర్టు

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 1966 మే 9 నుంచి జూలై 17 దాకా సుప్రీంకోర్టు పనిచేసి సెలవులు. అయితే ఈ సెలవుల్లో న్యాయమూర్తి శ్రీ వి. రామస్వామి న్యాయమూర్తి శ్రీ జె. వి. షాలట్‌లు అవసరమైన కేసులను విచారిస్తారు.

పారిశ్రామిక శిక్షణ సంస్థలు

తృతీయ ప్రణాళిక లక్ష్యం అధిగమన

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 : పారిశ్రామిక శిక్షణ సంస్థలలో మూడవ ప్రణాళికా కాలంలో లక్ష 'సీట్ల'ను కొత్తగా ఏర్పాటు చేయాలని పెట్టుకున్న లక్ష్యం అధిగమింపబడినట్లు కేంద్ర కార్మిక, ఉద్యోగశాఖవారు తమ 1965—66 వార్షిక నివేదికలో తెలియజేశారు.

1965 లో కొత్తగా 58 శిక్షణ సంస్థలు, కేంద్రాలు ప్రారంభం చేయబడినాయి. ఈ కొత్త సంస్థలలో మొత్తం 113058 మంది శిక్షణ కల్పించే ఏర్పాటు ఉన్నాయి. దేశంలో ఇటువంటి సంస్థలు ఉత్తర ప్రదేశ్‌లో అధికంగా ఉన్నాయి. తర్వాత పంజాబు వస్తుంది.

యు. పి. లో ఇటువంటి సంస్థలు 49, పంజాబులో 47 ఉన్నాయి.

1961 మార్చిలో దేశంలో పరిశ్రమలలోను ఇతర వ్యవస్థిత వ్యాపార రంగాలలోను 120 లక్షల 90 వేల మంది ఉద్యోగాలలో ఉన్నారు. 1965 సెప్టెంబరునాటి ఈ సంఖ్య 149 లక్షల 60 వేలు అయింది.

విజయవాడలో కొత్తగ 100 పడకల ఆసుపత్రి

నాలుగవ ప్రణాళికలో రు. 10 లక్షల ఖర్చుతో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచన

బందరు ఏప్రిల్ 1 : నాలుగవ ప్రణాళికా కాలంలో విజయవాడలో రు 10 లక్షల ఖర్చుతో 100 పడకలు గల ఆసుపత్రిని నిర్మించదలచినట్లు మెడికల్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ డా. సి. ఎస్. రామచంద్రరావు యిక్కడ వెల్లడించారు

ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 'జంట ఆపరేషన్ల థియేటర్' 32 పడకలు 'పోస్టు ఆపరేటివ్ వార్డు' భవనాలకు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలోనే డా. రామచంద్రరావు యీ విషయాన్ని వెల్లడించారు. నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో దాదాపు 1000 మంది నర్సులు రాష్ట్రాని అవసరమని డా. రామచంద్రరావు అన్నారు.

మంత్రి తమ ప్రసంగంలో విజయవాడ, బందరు ఆసుపత్రులు రెండింటినీ ఏకకాలంలోనే అభివృద్ధి చేస్తున్నామనీ యీ రెండు ఆసుపత్రులలోను ఆధునిక వైద్యసదుపాయములను ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీని చెప్పారు.

సి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ లావేటి వీరరాఘవులు మాట్లాడుతూ నాలుగు వేల సంవత్సరాల క్రితం చరక భిక్షువరుడు ఉపదేశించిన వ్యాధులు వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ యీ నాటికీ కూడా ఎలాంగాని స్థితిలోనే వున్నాయన్నారు.

కొత్తగూడెం ధర్మల్ కేంద్రం సత్వర నిర్మాణానికి కృషి

అనుకున్న ప్రకారం పనిపూర్తి చేస్తే కంట్రాక్టర్లకు ప్రోత్సాహ బోనస్

హైదరాబాదు ఏప్రిల్ 10 కొత్తగూడెం మొదటి దశ (60 మెగావాట్ల యూనిట్) అనుకున్న ప్రకారం జూన్ మాసాంతానికి కంట్రాక్టర్లు పూర్తి చేసినట్లయితే, వారికి బోనస్ ఇవ్వడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి నిర్ణయించినట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది.

ప్రస్తుతం పుట్టివిద్యుత్ కొరత పరిస్థితి మెరుగు రావటమే విషయం ఈ కేంద్రం నిర్మాణంపై చాలావరకు ఆధారపడి వుంటున్నదట. ఇది పూర్తి చేయించడానికి విద్యుచ్ఛక్తి మండలి ఈ విధంగా కంట్రాక్టర్లను ప్రోత్సహించ తలపెట్టింది. అయితే నిర్ణీత కాలంలో గనుక ఈ పథకం పూర్తి కానిపక్షంలో కంట్రాక్టర్లపై విద్యుచ్ఛక్తి మండలి పెనాల్టీ కూడా విధించే అవకాశం వుంది.

షాబాద్‌లో వున్న ఆసోసియేటెడ్ సిమెంట్ సంస్థవారి వద్ద వున్న జనరేటరు ద్వారా, ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 6 మెగావాట్లు, ఆంధ్రకు ఇచ్చేందుకు వారు అంగీకరించారనీ, ఆ విద్యుత్‌ను తీసుకునేందుకు చేయవలసిన ఏర్పాట్లు ఒక నెలరోజులలో పూర్తి కాగలవని అధికార ప్రతినిధి ఒకరు నేడు 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'కి తెలియజేశారు.

వైజాగ్ రాష్ట్రం ఆంధ్రకు 18 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేయడానికి అంగీకరించారని దానిని తరవాతి విద్యుత్ కేంద్రం నుంచి తుంగభద్ర కేంద్రము దగ్గర తీసుకునేందుకు కావలసిన ఏర్పాట్లు జూలై 15 నాటికి పూర్తి చేయాలని హెచ్‌ఈసీ తుంగభద్ర డాము ప్రాంతంలోను వున్న రెండు కేంద్రాలలోను బ్యాక్‌బోన్ 36 మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. ఒకటి ప్రస్తుతం పని చేయడం లేదని అయన చెప్పారు. బయిందం ప్రకారం ఉత్పత్తి అయ్యే మొత్తం 72 మెగావాట్లలో 40 శాతం అనగా 30 మెగావాట్లు, వరకు వైజాగ్‌కు వెడతాయంటే అయితే ప్రస్తుతం పని చేస్తున్న ఒక కేంద్రములో ఉత్పత్తి అవుతున్న 27 మెగావాట్లను పూర్తిగావారికి ఇస్తున్నామని అయన చెప్పారు.

కార్పొలాక్టమ్ ప్రాజెక్టు

అప్పాదాబాదు, ఏప్రిల్ 9: నైలాన్‌కు అవసరమైన ప్రతిపదిక పదార్థాలను ఉత్పత్తి చేసేందుకుగాను గుజరాత్‌లో కార్పొలాక్టమ్ ప్రాజెక్టును నెలకొల్పుతున్నారు.

ఈ ప్రాజెక్టులో 15 వేల టన్నుల సరుకు ఉత్పత్తి అవుతుంది.

దీనిని బరోడాకు సమీపంలో నిర్మిస్తున్నారు. నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు అవుతుంది.

ప్రధాన మంత్రితో సాదిక్ మంతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని, కాశ్మీర్‌కు సంబంధించిన వ్యవహారాలను గూర్చి అదిలో జరుపుతారు.

కోసిగి సమీపాన అగ్ని ప్రమాదం

కోసిగి, ఏప్రిల్ 8: గ్రామానికి 4 మైళ్ళ దూరంలో వున్న రైతు కొట్టాలు ఈనెల 2 వ తేదీ రాత్రి పొలాత్రాగా అగ్నిప్రమాదానికి గురయినవి. 5 గుడిసెలు పూర్తి గా దగ్ధమయినవి. 5 గుడిసెలు పూర్తి గా దగ్ధమయినవి. 10 సం. బాలిక పూర్తిగా కాలిపోయింది. మొత్తం ఆస్తి నష్టం రు. 8 వేలు వుంటుందని భావించబడుతున్నది

ప్రధాన ఎన్నిక ఉద్యోగుల సమావేశం

పట్నా ఏప్రిల్ 9 - దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల ఉద్యోగులు ఇచ్చట సమావేశమై సార్వత్రిక సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేయవలసివున్న ఏర్పాట్లను గూర్చి చర్చించారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం ఈ సభను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి

మంత్రి శ్రీ గురుమూర్తి విచారభావం

అనంతపూర్, ఏప్రిల్ 10: పరిశ్రమలు స్థాపించటానికి తగు అవకాశాలు, పారిశ్రామిక శిక్షణ సదుపాయాలూ కల్పిస్తే ఆంధ్రప్రదేశ్ కూడ పంజాబ్ వలెనే శీఘ్ర పారిశ్రామిక ప్రగతిని సాధించగలదని రాష్ట్ర కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడిక్కడ అన్నారు.

గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టు అధ్యర్యాన వెంకట్రాయ జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గురుమూర్తి పై విధంగా అన్నారు. ఈ దృష్టిలోనే ప్రభుత్వం దాదాపు ప్రతిజిల్లాలోనూ పారిశ్రామిక శిక్షణసంస్థలను వెంకట్రాయిందనిఆయనఅన్నారు.

అనంతపురం జిల్లాలో గల విస్తృతమైన ఖనిజసంపదను లాభదాయకంగా వినియోగించుకునే నిమిత్తం సవివరమైన సర్వే జరుగాలని శ్రీ గురుమూర్తి సూచించారు.

Dalf
డాల్ఫ్
బట్టలనుబాగుగాచంపునది
అయిదుకేన్లు ద్రావకముయిచ్చును
Dalf-Dall
BAYER
బేయర్(ఇండియా) లి.

దక్షిణ రైల్వే

నోటీసు

II మరియు III తరగతులకు, ఎయిర్‌కండిషన్డ్ చైర్-కార్ సీట్లతోగల స్లీపర్ మరియు సిట్టింగ్ వసతులకై అడ్వాన్స్ బుకింగ్ కాలము తాత్కాలికముగా 10 నుండి 15 రోజుల వరకు పెంచబడినది.

2. ఈ వసతి అన్ని స్టేషన్లకు మరియు అన్ని వైపులకు వర్తింపచేయబడును. ఇట్లు పొడిగింపబడిన కాలపరిమితి 16 ఏప్రిల్, 1966 నుండి 31 జూలై 66 వరకు రెండు దినములు కలిసి—యేనాడైనను ప్రారంభమగు ప్రయాణములకు వర్తించును. 16ఏప్రిల్,1966 తేదీన చేయబోవు ప్రయాణమునకు 1—4—1966 తేదీన రిజర్వేషన్ చేసుకొనవచ్చును 1 ఆగస్టు, 1966 తేదీన చేయబోవు ప్రయాణములకు రిజర్వేషనులు 22—7—66 తేదీన చేసుకొనవచ్చును.

మదరాస్-3
29—3—66

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

సమగ్ర సమన్వయత
సత్వర షేవింగు
ఎంతో సరిశుభ్రము...ఎంతో పొదుపు!
PALMOLIVE
SHAVE STICK
పామొలివ్ షేవ్ స్టిక్—పామొలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. అనేక గడ్డము నిలుపు కాకుండా అంచే నురుగు నమ్మకమైనదిగా వుండును. ఒక స్టిక్‌తో మీరు వ్యక్తిగా వుండేలా త్వరితముగా రాలా నారములు గడ్డము చేసుకోగలరు!
PALMOLIVE
పామొలివ్ షేవింగ్ బ్రష్—పామొలివ్ షేవింగ్ బ్రష్—స్టాండర్డ్ షేవ్ రిలీఫ్ బిస్తుతో ...నురుగు బాగుగా వస్తుంది బ్రష్!
అపారమైన మంచి నురుగు... వ్యయము స్వల్పము...

చందాదారులకు మనవి

మీరు పంపు మనియార్డర్లు మాకు చేరుటకు వారము రోజులు పైన కావచ్చును. కాన దయచేసి మీ చందా గడువు తీరకముందే సొమ్ము మాకు అందునట్లు పంపకోరుచున్నాము.

ఉత్తరము వ్రాయునపుడును, చందా సొమ్ము పంపునపుడును చందా నెంబరును తప్పక తెలుపకోరెదము. చందా వివరములు ఈ క్రింద వివరించినాము.

★

దిన పత్రిక

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక సంవత్సరం	38—00	46—00
ఆరు మాసాలు	19—00	23—00
మూడు మాసాలు	9—50	11—50
ఒక మాసం	3—25	3—85

★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒక సంవత్సరం	18—20	19—25
ఆరు మాసాలు	9—10	9—62
మూడు మాసాలు	4—55	4—80

7, తంబుచెట్టివీధి,
మద్రాసు—1.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.

కోడిగుడ్లు: కొత్త రకం పరిశోధన

వాషింగ్టన్, ఏప్రిల్ 10: కోడిగుడ్లు పెట్టు ఖర్చుకంటుకున్నా ఇంకా గట్టిగా మందంగా వుండే విధంగా కోళ్ళు గ్రుడ్లు పెట్టడానికి నిత్య పరిశోధనలు జరుపుతున్నారు. ఇట్లా గ్రుడ్డుపై పెంకు మందంగా, గట్టిగా వుంటే, గ్రుడ్డు రవాణాలో పగుళ్ళు, తుక్కు అయి, గ్రుడ్డు పగుమత చేసేవారికి ఖర్చులు వాటిల్లుతున్న నష్టం చాలావరకు తగ్గిపోతుంది.

1964 లో రవాణా సందర్భంలో కోటి గ్రుడ్డు పాలిపోయినందున అమెరికాలో కనుండులకు 46 లక్షల డాలర్ల వరకు నష్టం వాటిల్లింది.

ఖర్చుకు కోడిగుడ్డుపై పెంకుగట్టిగా మందంగా వుండే విధమైన పరిణామాన్ని తెచ్చిపెట్టేందుకుగాను కాలిఫోర్నియా విశ్వ విద్యాలయానికిచెందిన ఇద్దరు శాస్త్రవేత్తలను డా. ఫ్రెంప్రాంక్, శ్రీ రామ్ బర్నెర్లు పరిశోధనలు సాగిస్తున్నారు.

కోడిగ్రుడ్డు పైపెంకు గనుక అంగుళంలో 500వ వంతు దళసరి కాగల్గితే, ప్రయోజనం సమకూరుతుందని వీరు భావిస్తున్నారు.

వీరు తమ పరిశోధనలలో, కోళ్ళు వున్న గదులలోని గాలిలోనికి కార్బన్ డైఆక్సైడ్ ను వదిలితే, అప్పుడు కోళ్ళు మామూలు గ్రుడ్లు కన్న12శాతం దళసరిగా వున్న గ్రుడ్డులను పెట్టాయి. అదేవిధంగా కోళ్ళు త్రాగే నీళ్ళలో పొటాషియం బైకార్బనేట్‌ను కలిపితే, అప్పుడు అవి మామూలు గ్రుడ్డు కన్నా, 6.6 శాతం దళసుకల్గిన పెంకులతో గ్రుడ్డు నుపెట్టాయి.

ఇప్పుడు లేబొరేటరీలలో జరిపిన యీ పరిశోధనలు ఇతరత్రాగూడా జరిగి, అవి ఇదే విధమైన ఫలితాలను ఇస్తినట యితే, అప్పుడు ప్రపంచంఅంతటా కూడా యీ పద్ధతులను అనుసరించడానికి వీలు ఏర్పడుతుంది.

గండ్రాయినుంచి కాకిరాయి ఎగుమతి

హైదరాబాద్ ఏప్రిల్ 9 : గండ్రాయి లోని కాకిరాయి త్రవ్వకం ప్రాజక్టునుండి 1965 మార్చి 31 వరకు మచిలీపట్నం రేవునుండి 30 365 టన్నులు కాకిరాయి రేవునుండి 36 811 టన్నులు ఎగుమతి అయినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

గోధుమమండలాల భవిష్యత్తుపై వారంరోజుల్లోగా నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: గోధుమ మండలాల సమస్యపై బడ్జెటు సంబంధిత సమావేశాలలో కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించనుందని ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

గోధుమలను పండిస్తున్న, వాడుకం చేస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శ్రీ సుబ్రహ్మణ్యం నేటి ఉదయం చర్చలు జరిపారు. ఈ చర్చల సమాలోచనలో, ఈ రాష్ట్రాలలోపే యీ సంవత్సరాలను కొనసాగనీయడమా లేదా కొనసాగనీయకపోవడమా అనే విషయంలో వీరి అభిప్రాయం కన్పించలేదని తెలిసిన్నట్లు మీడియాను చెప్పారు.

ఇప్పుడు గోధుమకు సంబంధించి కూడా యే రాష్ట్రానికి అరాష్ట్రం ఒక పండుగలాగా పని చేస్తున్నది.

ఉదయం జరిగిన యీ మంతనాలలో మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, పంజాబ్, యు. పి., బిహార్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. వీరిలో అధికసంఖ్యాకులు ప్రస్తుతం వున్న మండలాలను కదపకూడదని, వాటిని అలాగే వుండనీయడం మంచిదని ఈ ముఖ్యమంత్రులు భావించినట్లు తెలుస్తున్నది.

అంతేగాక, ఉత్పత్తిదారులకి లాభసాటిగా వుండే ధరను సమకూర్చే విషయంలో వున్న ఇబ్బందులను, అడ్డంకులను తొలగించవలసిందిగా కూడా వీరు కోరినట్లు తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ సందర్భంలో వీరు అభివ్యక్తం చేసిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమే ఈ వ్యవహారంలో ఒక నిర్ణయం చేస్తుంది. అట్లా చేసే అధికారాన్ని ఈ ముఖ్య మంత్రులు కేంద్రానికి ఇచ్చారు.

ఇప్పుడు వున్న విధంగానే గోధుమ మండలాలను కొనసాగించవలసిందని రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లు సూచించినట్లు తెలుస్తున్నది. గోధుమ మండలాన్ని విస్తరిస్తే తనకు సేవిధమైన అభ్యంతరమూ లేదని పంజాబు ముఖ్యమంత్రి అన్నారు. రాజ. బీహార్, గుజరాత్ రాష్ట్రాలు మాత్రం మండలం నిర్బంధాలను పూర్తిగా ఎత్తివేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

గోధుమలు, ఇంకా ఇతర ధాన్యాలకు సంబంధించి ఇప్పుడు కేంద్రపు నిర్బంధాలను పూర్తిగా ఎత్తివేయడం చక్కగా పని చేస్తున్నదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలాని అన్నారని, గోధుమను, ఆహారాలకు సంబంధించినంతవరకు వ్యాపారస్థుల నుండి లేవీ పద్ధతిని 40 శాతం సరుకును కొనుగోలు చేయడం కన్నా మార్గాంతరం కన్పించదని కూడా ఆమె అన్నారని తెలియవస్తున్నది.

ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వం సిఫార్సు చేస్తున్న కొనుగోలు ధరను ఖరారు చేయవలసిందిగా శ్రీమతి కృపలానీ కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

ఐ. ఓ. సి. తో ఒప్పందం

జమ్‌షెడ్‌పూర్, ఏప్రిల్ 9: ఇనుప ఖనిజపు ఉత్పత్తిదారు టాటా సంస్థకు సరఫరా కోసం ఇండియన్ ఆయిల్ కంపెనీతో తాతా సరస్ అండ్ స్టీల్ కంపెనీ ఒక ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందం ప్రకారం తాతా కంపెనీ వారి యంత్రపు కొలిమిలకు ఇండియన్ ఆయిల్ కంపెనీ 1.6 కోట్ల రూపాయల విలువ చేసే నూనెను సరఫరా చేస్తుందని కంపెనీ డైరెక్టరు శ్రీ ఎస్. కె. నానావటి తెలియజేశారు.

కోనసీమ కాలువల్లో పడవల నిలుపుదల

పత్రికుల ఆందోళన

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేటలో, ఏప్రిల్ 8: కోనసీమలో కల మూడు ప్రధానమైన కాలువలద్వారా సరకులరవాణాచేసే రమారమి 500 పడవలను గత వాల్కురోజులుగా మూడుకాలువలకు ప్రధాన ముఖద్వారంపైన లొల్లిలాకుల వద్ద నిలుపుదల చేశారు.

గోదావరిలో నీరు తక్కువగా వున్నందున రెండవవంట పూడ్చిన చేలకు కాలువలోని నీరు అందడంలేదు. కాలువలద్వారా సరకులు రవాణాచేసే పడవలు నిలిపివేసిన ఫలితంగా కాలువలోని నీటిమట్టం పెరుగగలదని పి. డబ్ల్యు. డి. అధికారులు భావించి ఈవని చేసినట్లు, పడవలు నిలిపివేసినందున, నీటిమట్టం పెరుగదు సరిగదా సరకు రవాణాకు, పెద్ద అంతరాయం ఏర్పడిందని, పడవ యజమానులు చెప్పారు.

కోనసీమలోకల పట్టణాలకు అన్నిరకాల సరకుల రవాణా నిత్యం పడవలపైనే జరుగుతూంది. సరకుల రవాణాకు లారీసౌకర్యాలు కోనసీమలో లేవు. సరకులరవాణా నిలచిన ఫలితంగా, బజార్లలో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కొన్ని సరకులు అసలు దొరకటమే లేదు. ఇదేమని వర్తకుల నడిగితే రవాణా కష్టంగా ఉందంటున్నారు.

కిర్సనాయిలు, పంచదార, నిర్ణీతమైన ధరలకు అమ్ముతున్నారు. లీటరు 50 పైసలకు అమ్మవలసిన కిర్సనాయిలు 75 పైసలకు, కిలో 1—25కు అమ్మవలసిన పంచదార 2—00కు అమ్ముతున్నారు. వీటిపై చర్యను ఎవరూ తీసుకోవడంలేదు.

కంట్రోలు ధరలకు సరకులు ప్రజలకు దొరకక, యమయాతనలు పడుతున్నారు.

అంబాజీపేటలో బియ్యానికి కటకట

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట, ఏప్రిల్ 8 : రమారమి 20 వేల జనాభాగలిగిన అంబాజీపేట పట్టణంలో గత మూడురోజులుగా, బియ్యం దొరకక ప్రజలు పస్తులతో అవస్థలు పడుతూ కాలక్షేపం చేస్తున్నారు.

ఇక్కడ సుమారు ఎనిమిది బియ్యంషాపులున్నాయి. వీరంతా చిల్లరగా, ఐదు, ఎనిదు బస్తాల చొప్పున రైతులవద్దనుంచి కిరీదు చేసి బియ్యంగా మార్చి ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే ప్రజలకు అమ్ముతున్నారు.

గత కొలదిరోజులుగా కమ్యూనియల్ టాక్సుకుచెందిన స్పెషల్ ఎ. పి. టి. ఒ. తరచు వీరి దుకాణాలను తనిఖీ చేయడమే కాకుండా లేనిపోని అనుమానాలతో, నిందలు మోపిన ఫలితంగా కొంతమంది తమ వ్యాపారాలను మానుకున్నారని, మిగతావారు దుకాణాలను తెరవటమేలేదని చెబుతున్నారు.

''ఆంధ్రపత్రిక'' విలేఖరి వర్తకులను కలుసుకోగా ఇలా అన్నారు : ''ప్రభుత్వానికి సరుకుకోటా యీయగల స్థోమత మాకు లేదు. మాకుగల కొద్దిపాటి స్తోమతతోనే వర్తకం చేస్తూ, ప్రజలకు ప్రభుత్వ రేట్లకు బియ్యం అందజేస్తున్నాము. మేము బ్లాక్ మార్కెట్‌చేస్తే పట్టుకోవాలిగాని, ఏ పాడూ ఎరుగని మమ్ములను బెదిరిం ఈ అధికారులు అనుమానంతో అవమానంకు గురిచేస్తున్నారు. డిసెంబరు నెలాఖరున మా దుకాణాలకు బియ్యం సప్లయిలై అనుమతి దరఖాస్తులు అధికారులకు పంపినా ఇప్పటి వరకు మంజూరుకాలేదు.

ఇట్టి పరిస్థితులలో బ్లాక్‌మార్కెట్ చేస్తున్నామనే నిందను స్పెషల్ ఎ. పి. టి. ఒ. మోపడమే కాకుండా, కొట్లు మూయించి వేస్తానని వర్తకులను మసిచేసేస్తానని అనడమే వర్తకజాతికే అవమానం. అందుచేతనే మేము దుకాణాలు తెరవడంలేదు'' అన్నారు.

దీనిఫలితంగా నిత్యం బియ్యం కొనుక్కునే ప్రజలు అవస్థలకు గురిఅవుతున్నారు.

ఇట్టి పరిస్థితులలో ఉన్నతాధికారులు జోక్యం కల్గించుకుని, ప్రజలకు బియ్యం, దొరికేలాగున ఏర్పాటు చేయాలని ప్రజలు భావిస్తున్నారు.

చిన్నకారు ప్రాజెక్టు

కేంద్రం పై ఖరీపై నిజలింగప్ప విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 : చిన్నకారు ప్రాజెక్టు షరుతులతో మైసూరు ప్రభుత్వాన్ని ముందుకు పోకుండా అవుతున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కేంద్రాన్ని విమర్శించారు.

కేంద్రం యీ పైఖరి మరదృష్టకరిగాను, హేతుబద్ధంగాను వున్నదని ఆయన నేడు పత్రికా విలేకరులతో గోష్ఠిలో అంటూ నేను ఇంతకన్నా కటినమైన అనదలచుకోలేదు అన్నారు.

ఈ చిన్నకారు యొక్క సమూనా కూడా సిద్ధం అవుతున్నదని, ఆ కారు మొదటి సంచి చివరిదాకా తయారు చేయగల స్థితిలో, మైసూరు వున్నదని, ఇప్పుడు కావలసిందల్లా యంత్రసామాగ్రి మాత్రమేనని, ఈ యంత్ర సామాగ్రి కూడా విదేశీద్రవ్యం అంతగా అవసరం లేదని ఆయన అన్నారు.

అవకాశం గనుక ఇస్తే, మైసూరు రాష్ట్రం వున్న నిధులను 'మొదటి రకంకారు''కు సిద్ధం చేస్తారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఆయన ఇంకా ఇటా అన్నారు:''మైసూరులోనే చిన్నతరహా కారుకు రాకీ అధికంగా వుంది. దేశం అంతటా కూడా అంతే. ఈ కార్లు కావాలని డాక్టర్లు, శాసనసభ్యులు, ఇంజనీర్లు, ప్రజలు కూడా ఒకేవిధంగా దర భాస్తులు పెడుతున్నారు.

అయితే ఇక్కడ లోపం ఎక్కడ వున్నదీ అనగా, ''వున్న లోపం అంతా ఒక నిర్ణయానికి రాలేకపోవడంలోనే వున్నది'' అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

చిత్తూరుజిల్లా గ్రామాల్లో ఆహార క్లిష్టపరిస్థితి

రాష్ట్రప్రభుత్వానికి స్పష్టంగా నివేదిక

సలమనేరు, ఏప్రిల్ 8: మార్చి 31 వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు, స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ రంగాగారు, చిత్తూరు జిల్లా ఆహార పరిస్థితిని పరిశీలించటానికి వచ్చి జిల్లాలో చిత్తూరు, సలమనేరు, కుప్పం, పుత్తూరు, నగరి, నాగలాపురం, సత్యవేడు తాలూకాలు పర్యటించి ప్రజలందరినీ కలసి ఆహార పరిస్థితిని తెలుసుకుని ఒక నివేదిక ఆంధ్రప్రభుత్వానికీ, జిల్లా కలెక్టరుకూ పంపించారు. వారివెంట జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ పి. వెంకటకృష్ణయ్యనాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ టి. సి. రాజన్, కార్యదర్శులు శ్రీ సి. వి. సిద్ధయ్యమూర్తి, మరియు శ్రీ కె. బి. సిద్ధయ్యనాయుడు గారలు కూడ వున్నారు.

ప్రభుత్వానికి పంపిన నివేదికలో చిత్తూరు జిల్లా పరిస్థితిని యిలా వివరించారు: ''సలమనేరు, కుప్పం తాలూకాలో ప్రతిచోటా చెక్ పోస్టులవారి యిబ్బంది వానాటికీ శ్రుతిమించుతున్నదని ప్రజలు చెప్పుకున్నారు. ఇంతకు ముందు స్వతంత్రపార్టీ నిర్వహించిన ప్రజా రక్షణ యాత్రలో కలెక్టరుకు నివేదించి, దానిపై వారు 20 కె. జి.ల వరకూ ఆహార ధాన్యాలను యెవరైనా తీసుకుని పోవచ్చును, అనే వుత్తర్వును యెవరు కూడ పాటించడము లేదు అని పిర్యాదు చేశారు. ఇదిగాక పట్టణాల పరిహద్దులలోనే ఈ చెక్‌పోస్టులను వేసినందున, పరిసర గ్రామాలవారు పట్టణంలో నుండి ముందుగా తీసుకుపోవడాన్ని చెక్‌పోస్టులవారు తీవ్రంగా నిరోధిస్తున్నారు. ఇది అసలే ఆకటికి అలమటి అవుతున్న ప్రజానీకాన్ని మరీ బాధించటానికి దారితీసింది.

ఇకవున్న రేషన్ షాపులకు అసలే ధాన్యం సరఫరా చేయడంలేదు. గ్రామాల్లో వారానికి రెండురోజుల భత్యం కూడా యివ్వడంలేదు.

ఇది ఇలా వుండగా పుంగనూరు తాలూకాలో ఎంతమంది ప్రైవేటు వర్తకులు కడపజిల్లా నుండి, ఆహారధాన్యాలను తెచ్చి పోడేళ్ళి, రాయల్‌పేట, సోమల, ఉప్పరపలి ఈతాంటి గ్రామాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే తక్కువ రేటుకు అమ్ముతుంటే వారిపై కేసులు బనాయించి, వారిని కాస్త మానుకునే లాగచేశారు. ఇప్పుడు ఆ ప్రాంతాలవారి లవన్న వర్తనాతీతంగా వుంది.

ఈ విషయంలో బిల్లాకలెక్టరు కలుగజేసుకుని అట్టివారిపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించి, ఒకవేళ వారికి ఆహార ధాన్యాలు అమ్మే లైసెన్సులు లేకుంటే వెంటనే వారికి లైసెన్సులు యివ్వాలి.

ఇక రైతులు తమకున్న కాస్త స్టాకునుకూడ మిల్లుకు వేయడంలో విపరీతమైన నిబంధనలను అమలు పెట్టారు. ఒక రైతు ఒక్కమూట వడ్లు మిల్లుకు వేయాలంటే ఇరవై మైళ్ళ దూరంలో వున్న తాసిల్దారుకు అర్జీ పెట్టుకోవాలి. దానికిగాను అతడు అటు దారు పర్యాయాలైనా తిరగాలి. పైగా ప్రతి దానికీ రూపాయి బిళ్లతో అర్జీ దాఖలుచేయాలి.

ఎక్కడ ఘాచినా కూలీనలను లేక చాలా మంది వలసలు పోతున్నారు. ఇలా వచ్చినవారు ఎక్కడైనా కూలిపని దొరికి రోజంతా కూలి చేసినా సాయంత్రం అయితే వారు ఆపూరి వారుకాని కారణాన వారికి ఆహారధాన్యాలు రేషన్ షాపులో యిస్తడంలేదు.

ఇదివరకూ చిత్తూరు నుండీ బెల్టు ఏరియా వరకూ, బెల్టు యేరియా కానిచోటికి కున్నబిల్లులచూపెట్టి ఒక్కక్కరు 10 క్వింటాల్సు వరకూ తీసుకుపోవచ్చును. అని వుత్తర్వు వుండేది. దీని మూలంగా కొందరు అప్పుడప్పుడు వచ్చే క్వింటాల్సు తీసుకుని వచ్చి గ్రామాల్లో చిల్లరగా విక్రయిస్తూ వుండేది. ఎందుకో ఏమో దానిని కూడ హఠాత్తుగా ఆపివేసినందున గ్రామాలలోని వారి పరిస్థితి మరీ దిగ్భ్రమపోయింది. గనుక ఎక్కడైనా వుంటే శేరు రెండు రూపాయల ఇరవై ఐదు పైసల కమ్ముతున్నారు. ప్రభుత్వమేమో యిది యిన్‌పోర్మన్ రేషనింగు అని ప్రజల సంగతి పట్టించుకోవడమే లేదు.

ప్రజలు కూలిపనులకై దేశద్రిమ్మరులై పోతున్నారు. ఎక్కడకిపోయినా పనులు దొరక్క నిరాశాభాజనులగుతున్నారు.

పశువుల సంగతి గమనించేవారే లేరు. కొన్నికొన్ని చోట్ల పశువులు నీరు త్రాగటానికి ఆరుమైళ్ళు, ఏడు మైళ్ళు పోతున్నాయంటే ఆశ్చర్యంగా వుంది.

ప్రభుత్వం యిచ్చే అన్నిరకాల అప్పులనూ, విరివిగా ప్రచారం ద్వారా అందరికీ తెలిసేటట్టు చేయాలి, ముఖ్యంగా పేదలకు యివి అందేలాగ చూడాలి.

గడ్డి చౌకగా దొరికే ప్రాంతాల నుండీ ప్రభుత్వం స్వయంగా తెప్పించి, తక్కువ ధరకు, అప్పు రూపంగా రైతులకు యిచ్చి నోరులేని పశువుని కాపాడాలి.

వెంటనే త్రాగుడు బావులు లోతు చేయించి, మంచినీటి సౌకర్యాలను మెరుగు పర్చాలి.

పెల్టు యేరియా కానివారిని 20 కె. జి.లు వరకూ ఆహారధాన్యాలను తీసుకుపోవడాన్ని నిరోధించరాదు.

తన స్వంత ధాన్యాన్ని మిల్లుకు వేసుకోవాలంటే, మిల్లు యజమానికి తన స్వంత ధాన్యం అని వ్రాత మూలకంగా వ్రాసి యిచ్చి మిల్లుకు వేసుకునేందుకు కనీసం [illegible] మూటల వరకూ సౌకర్యం కల్గించాలి.

అప్పులు, సబ్సిడీలు, శిస్తులు, సేమ్పులు, ఈలాంటి సమస్యల్లో వెంటనే ఆదుకోకపోతే, యిచ్చి యుండే డిమాండులు, చేసి యుండే జప్తులు వెంటనే రద్దు సరవాలి.

పలమనేరు తాలూకాలో రద్దు చేసిన రేషన్ షాపులను తిరిగి పునరుద్ధరించి, ఎక్కడ కూడా ఒకరికే పెద్దపీట సాగకుండా ఒకరిపై ఒకరు పోటీ వుండేందుకుగాను రెండేకి తక్కువ గాకుండా రేషన్ షాపులు పెట్టాలి.

తూర్పుపాకిస్తాన్‌లో కలరా, మసూచి

ఢాక్కా, ఏప్రిల్ 9: తూర్పుపాకిస్తాన్‌లో జెస్సోర్ నెల్లూరు ప్రాంతాలలో కలరా, మసూచి వ్యాధులు వ్యాపించి వున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందిన వార్తలను బట్టి ఖుల్నాలో సంవత్సరంలో 18 మంది మరణించారు. జెస్సోర్ జిల్లాలో మసూచివలన 60 మంది మరణించారు. గత అనధికార వార్తలను బట్టి ఢాకా జిల్లాలో సుమారు మొత్తం 100 మంది దాకా మరణించినట్లు తెలుస్తున్నది.

పిడుగుపాటుకు ఒకరి మృతి

త్రివేండ్రం, ఏప్రిల్ 9: కేరళలో కరమణి అనే చోట పిడుగుపాటుకు ఒక స్త్రీ మరణించింది. ఇద్దరు క్షతగాత్రులైనారు. ఈ సంఘటన ఇవ్వాళ సాయంత్రం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చారు. క్షతగాత్రులు గూడా స్త్రీలే. అంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

నేషనల్ రోడ్డు బోర్డు ఏర్పాటుకు సూచన

బొంబాయి, ఏప్రిల్ 10: రోడ్డు రవాణాపై విధిస్తున్న అన్నిరకాల పన్నులు వసూలయే అడబ్బును వ్యయపెట్టేందుకు తగిన అధికారులతో నేషనల్ రోడ్డుబోర్డును ఏర్పాటు చేయాలని భారత్ ఆటోమోబైల్ అసోసియేషన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. వి. బి. రావు నిన్న యిచ్చట యీ ఫెడరేషన్ వార్షిక సర్వసభ్య వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇట్లా అన్నారు: దేశంలో రోడ్డు అభివృద్ధి మందంగా సాగుతున్నది. 15 సంవత్సరాలు అభివృద్ధి ప్రణాళికలు అమలు జరిపిన అనంతరం కూడా, భారతదేశం వంతెన చాలినన్ని లేవు. 14 పెద్ద వంతెనలు ముఖ్యంగా అవసరం. ఇలాంటి రోడ్లు, ఇంకా ఇతరమైన పెద్దమార్గాలు అతుకు బొంతల లాగా వున్నాయి. వీటిని అన్నింటిని చక్కగా కలిపి అరటి, 209 మైళ్ల రోడ్లు నిర్మించాలి. పెద్దరోడ్డు సంగతి ఇటా? వుంది. ఇక చిన్నరోడ్డు సంగతి చెప్పనే అవసరంలేదు.

''ఆస్ట్రేలియాలో వున్న పద్ధతిగా ఇక్కడ కూడా నేషనల్ రోడ్డు బోర్డును ఏర్పాటు చేసి, ఈ రోడ్డురవాణా మీద కేంద్రమేమి, రాష్ట్రాలేమి, పురపాలక సంఘాలేమి విధిస్తున్న సుంకాలను క్రమబద్ధం చేస్తే, అప్పుడు ప్రస్తుతం సుంకాల వ్యవహారంలో కన్పిస్తున్న హెచ్చుతగ్గులన్నీ పోయి, రోడ్డును సుష్టుగా వుంచేటందుకు వీలు అభిస్తుంది

తమ ప్రసంగంలో శ్రీ రావ్ ప్రస్తుతం రోడ్డురవాణా మీద వున్న అన్నిరకాల పన్నులను ఒకేవిధమైన పన్నును విధించడం కష్టంగా ఉందన్నారు.

అంబాజీపేటలో బియ్యానికి కటకట

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట, ఏప్రిల్ 8 : రమారమి 20 వేల జనాభాగలిగిన అంబాజీపేట పట్టణంలో గత మూడురోజులుగా, బియ్యం దొరకక ప్రజలు పస్తులతో అవస్థలు పడుతూ కాలక్షేపం చేస్తున్నారు.

ఇక్కడ సుమారు ఎనిమిది బియ్యంషాపులున్నాయి. వీరంతా చిల్లరగా, ఐదు, ఎనిదు బస్తాల చొప్పున రైతులవద్దనుంచి కిరీదు చేసి బియ్యంగా మార్చి ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే ప్రజలకు అమ్ముతున్నారు.

గత కొలదిరోజులుగా కమ్యూనియల్ టాక్సుకుచెందిన స్పెషల్ ఎ. పి. టి. ఒ. తరచు వీరి దుకాణాలను తనిఖీ చేయడమే కాకుండా లేనిపోని అనుమానాలతో, నిందలు మోపిన ఫలితంగా కొంతమంది తమ వ్యాపారాలను మానుకున్నారని, మిగతావారు దుకాణాలను తెరవటమేలేదని చెబుతున్నారు.

''ఆంధ్రపత్రిక'' విలేఖరి వర్తకులను కలుసుకోగా ఇలా అన్నారు : ''ప్రభుత్వానికి సరుకుకోటా యీయగల స్థోమత మాకు లేదు. మాకుగల కొద్దిపాటి స్తోమతతోనే వర్తకం చేస్తూ, ప్రజలకు ప్రభుత్వ రేట్లకు బియ్యం అందజేస్తున్నాము. మేము బ్లాక్ మార్కెట్‌చేస్తే పట్టుకోవాలిగాని, ఏ పాడూ ఎరుగని మమ్ములను బెదిరిం ఈ అధికారులు అనుమానంతో అవమానంకు గురిచేస్తున్నారు. డిసెంబరు నెలాఖరున మా దుకాణాలకు బియ్యం సప్లయిలై అనుమతి దరఖాస్తులు అధికారులకు పంపినా ఇప్పటి వరకు మంజూరుకాలేదు.

ఇట్టి పరిస్థితులలో బ్లాక్‌మార్కెట్ చేస్తున్నామనే నిందను స్పెషల్ ఎ. పి. టి. ఒ. మోపడమే కాకుండా, కొట్లు మూయించి వేస్తానని వర్తకులను మసిచేసేస్తానని అనడమే వర్తకజాతికే అవమానం. అందుచేతనే మేము దుకాణాలు తెరవడంలేదు'' అన్నారు.

దీనిఫలితంగా నిత్యం బియ్యం కొనుక్కునే ప్రజలు అవస్థలకు గురిఅవుతున్నారు.

ఇట్టి పరిస్థితులలో ఉన్నతాధికారులు జోక్యం కల్గించుకుని, ప్రజలకు బియ్యం, దొరికేలాగున ఏర్పాటు చేయాలని ప్రజలు భావిస్తున్నారు.

ఉల్లాస్‌నగర్ లో నిర్వాసితుల అల్లర్లు: పోలీస్ స్టేషన్ పై దాడి

ఉల్లాస్‌నగర్ ఏప్రిల్ 10: ఇక్కడకు 30 మైళ్ల దూరంలోనున్న నిర్వాసితుల కాలనీలో నిన్నంతా అల్లర్లు చెలరేగాయి.

మొన్న ఒక భూస్వామి యింటిపై నిర్వాసులు దాడిచేసిన సందర్భంలో పోలీసులు తుపాకులు ప్రేల్చారు. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని నిర్వాసితుల కార్యాచరణ సంఘం ఆందోళన ప్రారంభించింది. ఆ సందర్భంలోనే అల్లర్లు చెలరేగాయి.

దాదాపు 1000 మంది గల గుంపు ఒకటి షాప్ పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా పోలీసులు బాష్పవాయువు లాఠీల ప్రయోగించారు. ఈ సంఘర్షణలో 17 మంది పోలీసులకు ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లకు ఒక డిప్యూటీ సూపరింటెండెంటుకు గాయాలు తగిలాయి. లాఠీచార్జీ ఫలితంగా 13 మంది ప్రదర్శకులు గాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు. వారందరినీ మేజిస్ట్రేటు జామీను మీద విడుదల చేశారు.

నిన్న ప్రదర్శకులు రోడ్డు రవాణా సంస్థకు చెందిన 9 బస్సులపై రాళ్ల రువ్వి నష్టం కలిగించారు. వారిని చెదరగొట్టడానికి పోలీసులు అనేకసార్లు బెత్తాలను ప్రయోగించారు.

నిన్న సాయంత్రానికి ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని అధికారు లన్నారు. 144 సెక్షన్ క్రింద యీ ప్రాంతంలో 5 ధాన్యలు అమలు జరిపారు.

బ్యాంక్ ఆఫీసర్లకు జగ్జీవనరాం సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: సమర్థంగా పని చేయబడిందని, తమ పని వలన బ్యాంకింగ్ వ్యాపారానికేగాక, దేశానికి సమాజానికి కూడా మేలు చేకూరే విధంగా బ్యాంకు ఆఫీసర్లు పని చేయాలని కేంద్రమంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ నేడిచ్చట అఖిలభారత బ్యాంక్ ఆఫీసర్ల (ఢిల్లీ ప్రాంతం) మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

దేశం ఆర్థికవ్యవస్థ యావత్తూ బ్యాంకులతో సరిగ్గా పని చేయడం మీద ఆధారపడి వున్నదని బ్యాంకింగ్ వ్యవస్థలో ఏమి లోపం జరిగినా, అభివృద్ధి ప్రాజెక్టుల పనులేగాక, దేశంలో అన్నారు.

బ్యాంకు ఆఫీసర్ల కోరికలనుగూర్చి తమ శాఖ పరిశీలన చేస్తుందని కార్మిక చట్టాలన్న ఈ ఆఫీసర్ల సంస్థకు కూడా విస్తరిస్తుందన్ని శ్రీ జగ్జీవన్‌రాం హామీ యిచ్చారు.

ఈ మహాసభలో పూర్వపు న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. కె. సేన్‌కూడా మాట్లాడారు. ఈ తరగతి ఉద్యోగుల విషయమై కార్మిక సంబంధమైన శాసనాలలో అంతగా ఇంతవరకు పట్టించుకోవడం జరగలేదని ఆయన అన్నారు.

వర్తకులు

(పేజీ 209 తరువాయి)

అడ్డుగా వుండనీయకుండా తగిన చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శ్రీ ఎ. సి. సుబ్బయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన ఆందోళనలు, ఆస్తుల ధ్వంసం, ప్రజల ఆస్తులకు నష్టం కలిగించడం, ఇవి ఆ రాష్ట్రపు పరిపాలనకు, ఆర్థిక వ్యవస్థకు, పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకం కల్గించాయని అన్నారు.

SARES
అన్ని సమయాలకు తాజాగా ఆకర్షణీయమైన చీరలు మీకు అందించుట మా ప్రత్యేకత.
INDIA SILK HOUSE
PHONE: 86523 & 83647
FURNISHING DEPT. UPSTAIRS
PHONE: 81299
192, MOUNT ROAD, MADRAS-2.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747 Hyderabad: 42730